సామాజిక విలువల మాసపత్రిక

# చైతన్యం

సెప్టెంబరు 2026
రు. 20/-

## సంకల్ప బలం




**పాఠకులకు వినాయకచవితి శుభాకాంక్షలు**




ఆగస్టు 15 - న్యూఢిల్లీ



నేపాల్ లో వరద భీభత్సం




వ్యవస్థాపక సంపాదకురాలు

**తీగవరపు శాంతి**



# చైతన్యం
సంకల్ప బలం

**సామాజిక విలువల మాస పత్రిక**

**సెప్టెంబరు 2026**

సంపుటి -15 సంచిక - 12


## ఈ సంచికలో....


| | |
|---|---|
| సంపాదకీయం | 4 |
| వార్తా విశేషాలు | 7 |
| బెంచీ మీద నుంచో | 27 |
| సుభాషితాలు | 29 |
| కాశి మజిలీ కథలు | 30 |
| మహాభారతంలో ధృతరాష్ట్రుడు | 34 |
| నామనిఘంటువు ఆవశ్యకత | 38 |
| కొత్త రామానందంగారికి శుభాకాంక్షలు | 38 |
| ఉత్తరీయం వేసుకుంటే మంగళప్రదుడు | 39 |
| కలియుగ ప్రత్యక్ష దైవం | 41 |
| శ్రీ ఆంజనేయం | 46 |
| జర్నలిస్ట్ ఫోరం | 49 |



రచనలలోని అభిప్రాయాలు రచయితలవి మాత్రమే. పత్రిక యాజమాన్యానికి ఎటువంటి సంబంధమూ లేదు.

### పాఠక దేవుళ్ళకు వినాయక చవితి శుభాకాంక్షలు

హిందూ ధర్మంలో ప్రథమ పూజ్యాధిపతి వినాయకుడు (గణేశుడు ) శివ పార్వతుల కుమారుడు. ఏ పని మొదలుపెట్టినా ఎలాంటి ఆటంకాలు రాకుండా చూసే దేవుడు వినాయకుడు. జ్ఞానానికి, విజ్ఞానానికి చదువులకు ఆయన ఆధిపత్య దైవం. అందుకే ఏ పూనైనా ఏ పని చేయాలన్నా ముందుగా వినాయకుని తో ప్రారంభిస్తారు.

**తెలంగాణ వార్తలు :**

### గవర్నర్ తో సీఎం రేవంత్ భేటీ ... కొండా సురేఖ బర్తరఫ్ ఆమోదం

తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. మంత్రి కొండా సురేఖ, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డిపై కాంగ్రెస్ అధిష్టానం వేటు వేసింది. ఈ మేరకు హైకమాండ్ కేబినెట్ నుంచి సురేఖను తొలగించేందుకు అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో, సీఎం రేవంత్ రెడ్డి గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాకు లేఖ పంపారు. ఆమెను మంత్రివర్గం నుంచి తక్షణమే బర్తరఫ్ చేయాలని సీఎం సిఫార్సు చేశారు. గురువారం లోక్ భవన్ కి సీఎం రేవంత్ రెడ్డి వెళ్లి గవర్నర్ తో భేటీ అయ్యారు. అనంతరం సీఎం సిఫార్స్ ను గవర్నర్ ఆమోదించారు. కొండా సురేఖను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేస్తూ, నిర్ణయం తీసుకున్నారు.

**ఆంధ్రప్రదేశ్ వార్తలు:**

### పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు

మార్కాపురం పరిసర ప్రాంతాలలో అత్యంత ప్రాధాన్యత కలిగిన సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు (ఫేజ్ - 1) ను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆగస్టు 31 2026 న అధికారికంగా ప్రారంభించి జాతికి అంకితం చేశారు. ఈ ప్రాజెక్టులో భాగంగా కాలువలు, టన్నెల్స్ మరియు దానికి అనుసంధానంగా ఉన్న కీలకమైన స్టీల్ బ్రిడ్జి /నిర్మాణ పనులు పూర్తి చేసుకుని ప్రారంభానికి సిద్ధమయ్యాయి.

మూడు దశాబ్దాల ప్రజల కల అయిన ఈ ప్రాజెక్టు ద్వారా ప్రకాశం జిల్లా మార్కాపురం, ఎర్రగొండపాలెం, గిద్దలూరు, కనిగిరి వంటి కరువు పీడిత ప్రాంతాలకు సాగునీరు మరియు త్రాగునీరు అందనుంది.

### నేపాల్ సరిహద్దుల్లో జలప్రళయం

ఆగస్టు 26 నాడు టిబెట్, నేపాల్ లో సంభవించిన జలప్రళయం అత్యంత హృదయ విదారకమైనది. ఏమి జరుగుతుందో తెలుసుకునే లోపలే ప్రజలంతా ఆకస్మిక వరదల్లో కొట్టుకు పోయారు. మృతుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతూ, దొరికిన కొన్ని మృత దేహాలు కూడా అత్యంత బాధాకరంగా శరీర భాగాలు విడివిడిగా దొరికాయి.

పెద్ద ఎత్తున సహాయక చర్యలు కొనసాగుతున్న తరుణంలో తాజాగా టిబెట్ లో. భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 5.0గా నమోదైనట్లు సమాచారం. 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం నమోదైంది. ఇటీవల సంభవించిన ఆకస్మిక వరదలు 'హిమాలయ సునామీ' గా నేపాల్ విదేశాంగ మంత్రి శిశిర్ ఖయాల్ పేర్కొన్నారు. ఆకస్మిక వరదలకు సంబంధించి నేపాల్ లో 1252 మంది, టిబెట్ లో 21 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇరువైపులా 4,700 మంది గల్లంతయ్యారు. నేపాల్ లో 4, 216 మంది, టిబెట్ లో 541 మంది ఆచూకీ ఇప్పటికి తెలియరాలేదు. గల్లంతైన వారిలో 104 మంది నేపాలీ పౌరులు, 49 మంది భారతీయులు ఉన్నట్లు చైనా ప్రభుత్వం వెల్లడించింది. ఈ మధ్యకాలంలో ఇంత భారీ విపత్తును తాము చూడలేదని చెప్పారు. విపత్కర సమయంలో అండగా నిలిచినందుకు పొరుగు దేశాలకు, అంతర్జాతీయ సమాజానికి ధన్యవాదాలు తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో గాలింపు, సహాయక చర్యలు ముమ్మరం చేశామని, పౌరులను కాపాడడమే ప్రధాన బాధ్యత అని చెప్పారు.

### తెలంగాణ శాసనసభ , శాసనమండలి సమావేశాలు

సెప్టెంబర్ 7 వ తేదీన ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాలు. ఈ సందర్భంగా వేడి, వాడి చర్చలు జరగాలని, జరుగుతాయని కాంగ్రెస్ అధికారులు, ప్రతి పక్షాలు హోరెత్తించాయి. ప్రజలు కూడా అసెంబ్లీ సమావేశాల కోసం ఎంతగానో ఎదురు చూశారు. అయితే ఆదిలోనే హంసపాదం అన్నట్లుగా ప్రజలకుపయోగకరమైన చర్చలు మాటటుంచి, మొదటి రోజు నల్లబాడ్జీలతో హాజరైన భారాస సభ్యులు, పోలీసుల హడావిడి, నేతల సవాళ్లు, ప్రతి సవాళ్లు, గృహ నిర్బంధాలు, అడ్డగింతలు, అరెస్టులు, రాళ్ళ దాడులు, ఆందోళనలతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మహిళా శాసన సభ సభ్యులను అవమానించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలంటూ భారాస నిరసన

తెలిపారు. రెండో రోజు హరీశ్ రావుపై శాసన సభాపతి ప్రసాద్ కుమార్ ఆగ్రహం. శాసన సభలో మంగళవారం ఉదయం 10 గంటలకు ప్రారంభమైనప్పటి నుంచి భారాస ,భాజపా సభ్యులు నిరసనలు, నినాదాలతో హోరెత్తించారు. నినాదాలు కొనసాగుతుండగానే భాజపా శాసనసభాపక్ష నేత మహేశ్వర రెడ్డికి మైక్ ఇచ్చారు. ఈ సందర్భంగా 22 ఏ నిషేధిత జాబితా గురించి ఆయన మాట్లాడుతూ, ఒకే సంస్థకు భూములు కట్టబెట్టిన విషయంలో తాము ఆధారాలను సమర్పిస్తామన్నారు. ఆ అంశంపై చర్చించాలని పట్టుబట్టారు. అదే సమయంలో తమకు అవకాశం ఇవ్వడంలేదంటూ హరీశ్ రావు పోడియం వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించగా, మార్షల్స్ అడ్డుకున్నారు, ఈ క్రమంలో తోపులాట చోటుచేసుకోవడంతో సభను స్పీకర్ వాయిదా వేశారు. 22ఏ పై శాసన సభలో చర్చ ఎప్పుడు చేపడతారో చెప్పండి. అప్పటి వరకు తమ ఆందోళన కొనసాగుతుందని భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు, శాసన సభలో లేని సభ్యులను సస్పెండ్ చేయడం బాధాకరమని అన్నారు. దళితుడైన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను ఘోరమైన పదంతో దూషించారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాజకీయంగా ఎన్ని విభేదాలైనా ఉండచ్చు కానీ తల్లిని అవమానిస్తారా? అని ప్రశ్నించారు. కుల వివక్ష, అణచివేతను తమ ప్రభుత్వం ఉపేక్షించదని అన్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలదే కీచకపర్వం ... బిఆర్ఎస్ఎమ్మెల్యే లు సొంత పార్టీ మహిళా ఎమ్మెల్యేల పట్ల అనుచితంగా, అసభ్యకరంగా ప్రవర్తించారని మంత్రి సీతక్క ధ్వజమెత్తారు. ఇందుకు సంబంధించి అసెంబ్లీ గేటు వద్ద జరిగిన ఘటనపై వీడియోను ఆమె విడుదల చేసారు. శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో భారాస మండలి పక్ష నేత మధుసూదనాచారి అడిగిన ప్రశ్నకు ఈ మేరకు మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి బదులిచ్చారు. రాష్ట్రంలో అన్ని చెరువుల పరిరక్షణకు కమిటీ వేసే ప్రక్రియ ప్రారంభించామన్నారు. 44 వేల చెరువులను జియో ట్యాగింగ్ చేశామని, ఇప్పటికే ప్రభుత్వం చెరువుల పరిరక్షణకు రూ. 2,300 కోట్లు వెచ్చించినట్లు తెలిపారు.

### తెలంగాణాలో 369 పబ్లిక్ ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు టెండర్లు

రాష్ట్రంలో ఎలెక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని మరింత వేగవంతం చేయడంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఈవీ ఛార్జింగ్ మౌలిక వసతులను భారీగా విస్తరించేందుకు తెలంగాణ పునరుత్పాదక ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ కీలక చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా 369 పబ్లిక్ ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు, అప్ గ్రేడేషన్, వాణిజ్య నిర్వహణ కోసం ప్రయివేట్ ఛార్జ్ పాయింట్ ఆపరేటర్ల కోసం టెండర్లు ఆహ్వానించింది.

### ఉపాధ్యాయ దినోత్సవం

అజ్ఞానపు చీకట్లను తొలగించి, విద్యార్థులకు జ్ఞానాన్ని, మంచి సంస్కారాన్ని అందిస్తున్న ఉపాధ్యాయులందరికీ పాదాభివందనాలతో ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు. భారతదేశంలో ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5వ తేదీన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినాన్ని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటాం.

భారతదేశ మొదటి ఉపరాష్ట్రపతి, రెండవ రాష్ట్రపతి మరియు గొప్ప విద్యావేత్త అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ గౌరవార్థం 1962 నుండి ఈ రోజును ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహిస్తున్నారు. ఆ రోజు పాఠశాలల్లో విద్యార్థులు తమ ఉపాధ్యాయులకు పూలు, పళ్ళు ఇచ్చి, పాదాభివందనం చేసి, గురువుల నుండి వారు పొందిన జ్ఞానాన్ని, గురువుల గొప్పతనాన్ని, అనుభూతిని అందరితో పంచుకుంటారు.

142 కోట్లకు పైగా జనాభాతో ప్రపంచంలో మొదటి స్థానంలో ఉన్న భారతదేశం, 32, 87, 263 చ.కి. మీ. విస్తీర్ణంతో వైశాల్యంలో ఏడవ స్థానంలో ఉన్న అతిపెద్ద స్వేచ్ఛాయుత ప్రజాస్వామ్య దేశం మనది. ఈ దేశంలో ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవడం, గురువులను సత్కరించడం తో పిల్లలందరూ ఒక గొప్ప అనుభూతిని పొందుతారు. మనల్ని జ్ఞానవంతులుగా తీర్చి దిద్దడంలో గురువు కృషి వెలకట్టలేనిది. అలాగే జీవితమంతా గురువును తల్చుకుంటూ శిష్యులు అపారమైన అనుభూతిని పొందుతారు. అయితే క్రమేణా గురు శిష్యుల మధ్య కొంత వరకు ఆ అనుభూతి తగ్గిందనే చెప్పాలి. గురువులలో కొందరిలో ధన ఆకాంక్ష మొదలైందని చెప్పాలి. అలాగే శిష్యులలో గురువు అంటే గౌరవం, భక్తి కూడా తగ్గి నిర్లక్ష్య ధోరణి పెరుగుతోంది.

చదువుకునే విద్యార్థులలో సంస్కారం అనేది లోపించి, అహంకారం పెరుగుతోంది. దీనికి ముఖ్యంగా తల్లిదండ్రులు, గురువులు కూడా విద్యార్థులకు ఒక్క పాఠ్యాంశాలు మీద మాత్రమే కాక, అనేక విషయాల మీద దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మన ఆచార సంప్రదాయాలు, మోరల్ క్లాసులు, లైబ్రరీ లో చదువుకోవడం, మొక్కలు పెంచడం, ఇతరులకు సేవ చేయడం వంటివాటిని పాఠ్యాంశంలో భాగంగా చేర్చవలసిన అవసరం

ఎంతైనా ఉంది. వీటన్నిటికీ ప్రాధాన్యత నిచ్చి, క్రెడిట్స్ ఇచ్చి, తర్వాత క్లాసుల్లో జారడానికి ప్రాధాన్యత నిస్తే, విద్యార్థులకు తల్లిదండ్రులకు శ్రద్ధ వచ్చి, అన్ని నేర్చుకుంటారు.

ముఖ్యంగా అమెరికా లాంటి దేశాల్లో క్లాస్ మార్క్స్ పాటు, వేరే ఇంకా ఆటలకు గాని, సేవకు గాని కళలకు గాని ప్రాధాన్యత నిస్తే, అటువంటి వారికి మంచి కాలేజీలలో సీటు పొందేందుకు ప్రాధాన్యత లభిస్తుంది విద్యార్థులకు. అందుకే అక్కడ విద్యార్థులు చదువు, క్లాసులో మార్కులేకాక, అన్నిటి మీద ఫోకస్ చేస్తారు. అలాగే క్లాసులో వారు నేర్చుకునే సబ్జెక్ట్స్ కూడా ఉద్యోగంలో వారికి ఉపయోగపడేటట్లుగా ప్రభుత్వం తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రస్తుత కాలమాన పరిస్థితులకు తగ్గట్టుగా, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే విధంగా ఉండేటట్లు పాఠ్యాంశాలు ప్రచురించాలి.

మన దేశంలోని ఉపాధ్యాయులను విదేశాలకు పంపి, అక్కడ విద్యావిధానాన్ని నేర్చుకోమని చెప్పాలి. నేటి యువతే రేపటి పౌరులు కాబట్టి ఇటు తల్లిదండ్రులు. ప్రభుత్వం కూడా అత్యంత జాగరూకత వహించాల్సిన అవసరం ఎంతైనా వుంది.

మన పాత పద్ధతులు అనుసరిస్తూనే అభివృద్ధికి బాటలుగా విద్యావిధానాన్ని రూపొందించవలసిన అవసరం ఎంతైనా ఉంది. అలాగే గురువులు కూడా విద్యార్థుల తెలివి తేటల స్థాయికి తగినట్లుగా విద్య మీద అంకితభావం కలిగేటట్లుగా బోధించాల్సిన అవసరం ఉంది.

### సర్కారు బడుల్లో 'AI ' గురువులు

కృత్రిమ మేధ టూల్స్ తో వీడియో పాఠాల రూప కల్పన --- తరగతి గదిలో విద్యార్థులకు చూపుతూ సులభంగా అర్థమయ్యేలా కృషి. పాఠశాలల్లో ఇప్పుడున్నది జెన్ ఆల్ఫా విద్యార్థులు. వారికి చాక్ పీస్ పట్టుకుని నల్ల బోర్డుపై రాస్తూ పాఠాలు వివరిస్తే సరిపోదు. అందుకే కొందరు ఉపాధ్యాయులు కాలానుగుణంగా మారుతూ, సాంకేతికతను ఒంట బట్టించుకుని కృత్రిమ మేధ (AI ) తో బోధనా నైపుణ్యాలను పెంచుకుంటున్నారు. పిల్లలకు సులభంగా అర్థమయ్యేలా పాఠ్యాంశాలను వీడియోల రూపంలోకి మార్చి తెరపై ప్రదర్శిస్తూ సినిమా కథలా వినూత్నంగా బోధిస్తున్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని అలాంటి కొందరు ప్రభుత్వ టీచర్లపై ప్రత్యేక కథనాలు కూడా రూపొందిస్తున్నారు.

### ట్రంప్ మదిలో మోదీకి ప్రత్యేక స్థానం

భారత్ అమెరికాల మధ్య దౌత్య సంబంధాలు ఎంతో బలంగా ఉన్నాయని అమెరికా రాయబారి సెర్గియా గోర్ పేర్కొన్నారు. ఫ్లోరిడా రాష్ట్రంలోని మయామీలో, వచ్చే డిశంబర్ లో జరగనున్న జీ 20 సదస్సులో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అతి ప్రధానంగా కలవాలనుకుంటున్న ప్రపంచనేతల జాబితాలో ప్రధాని నరేంద్ర మోదీ అగ్రభాగంలో ఉన్నారని, జీ 20 సదస్సుకు ప్రధాని మోదీ హాజరవుతారని, సదస్సులో 35 మంది దేశాధినేతల్లో ఎవరిని కలవాలని కోరుకుంటున్నారని ట్రంప్ ను అడగగా మోదీ పేరు ప్రముఖంగా ప్రస్తావించారు అని గోర్ చెప్పారు.

ప్రస్తుత కాలమాన పరిస్థితులను బట్టి చూస్తే, మనం గమనించవలసింది ఏమిటంటే.... భగవంతుడు సృష్టించిన 84 లక్షల జీవరాసులు పూజింపదగినవే. పూర్వం అందుకే చెట్టు, పుట్ట అన్నిటిని ప్రేమించి ఆరాధించేవారు. కనీసం వాటిని చంపేసేవారు కాదు. ప్రస్తుత కాలంలో ఈ మానవజాతి పూర్తి విరుద్ధంగా నడుస్తోంది. తాము ఆనందంగా జీవించడానికి ఏ పుట్ట అడ్డు వచ్చినా, చెట్టు అడ్డు వచ్చినా నరికేసి ఆనందంగా బతుకుదాం అనే ఆరాటంలో ఉంటున్నారు. అటువంటివే పగ బట్టి, మనిషి జీవించడానికే ప్రకృతి అనేక ఆటంకాలు సృష్టిస్తోంది. మొన్న ఏర్పడిన నేపాల్ విపత్తును చూసిన పండిత పామరుల మనం ప్రకృతిని హింసించడం వల్లనే, ఈ రోజు ఇలా అయ్యాము అని అంటున్నారు.



కావున మనమందరం ఈ చిన్న జీవితాన్ని ఎవరికీ హాని కలిగించకుండా సుఖంగా జీవించాలని మన చైతన్యం సంకల్పబలం కోరుకుంటోంది.

సర్వేజనా సుఖినోభవంతు

తీగవరపు శాంతి

# వార్తా విశేషాలు

## నటి షావుకారు జానకి మృతి

ప్రముఖ సీనియర్ నటి షావుకారు జానకి మృతి చెందారు.ఆమె వయస్సు 94 సంవత్సరాలు. గత కొంత కాలంగా..అనారోగ్యంతో బాధడుతున్న ఆమె.. చెన్నైలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఈ మధ్యాహ్నం తుది శ్వాసవిడిచారు. ఆంధ్రప్రదేశ్‌లోని రాజమహేంద్రవరంలో జన్మించిన ఆమె.. చిన్నతనంలోనే నాటకాల్లో పలు పాత్రలు పోషిస్తూ ... 11 ఏళ్లకు రేడియోలో ఒక తెలుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. 1949లో 'రక్షా రేఖ' సినిమాతో చలనచిత్ర రంగంలోకి అడుగుపెట్టారు. ఆ తర్వాత 1950లో 'షావుకారు' సినిమా హిట్ కావడంతో ఆమెకు షావుకారు జానకిగా పేరు వచ్చింది. ఆ తర్వాత అనేక విజయవంతమైన చిత్రాల్లో నటించారు. తెలుగు, తమిళ, కన్నడ భాషలలో సుమారు 400 చిత్రాల్లో, హిందీ ,మలయాళ భాషలో నటించి మెప్పించారు. సినీ రంగానికి ఆమె చేసిన సేవలకు గాను భారత ప్రభుత్వం 2022లో ఆమెను పద్మశ్రీ పురస్కారంతో సత్కరించింది. వద్దంటే డబ్బు- కన్యా శుల్కం-పిచ్చి పుల్లయ్య- రేచుక్క-పగటిచుక్క- రోజులు మారాయి- సొంతవూరు- జయం మనదే- డాక్టర్ చక్రవర్తి- సంసారం ఒక చదరంగం-తోడికోడళ్ళు- బాబు బంగారం- గీతాంజలి ఇలా అనేక విజయవంతమైన చిత్రాలలో ఆమె నటించారు.





# నేపాల్‌లో చిక్కుకున్న తెలంగాణ వాసుల భద్రతపై ప్రత్యేక దృష్టి

నేపాల్‌లో ఆకస్మిక వరదల నేపథ్యంలో అక్కడ ఉన్న తెలంగాణ వాసుల భద్రతపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కుటుంబ సభ్యులు, బంధువులు అందించిన సమాచారంతో ఇప్పటివరకు 23 మంది తెలంగాణ వాసులను ప్రాథమి-కంగా గుర్తించి, వారి వివరాలను కేంద్ర విదేశాంగ శాఖకు పంపినట్లు చెప్పారు.వారి ఆచూకీ, భద్రతపై కేంద్ర విదేశాంగ శాఖ, కాఠ్మాండు భారత రాయబార కార్యాలయం, నేపాల్ అధికారులతో తెలంగాణ ప్రభుత్వం నిరంతరం సమన్వయం చేస్తోందన్నారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ప్రత్యేక హెల్ప్‌లైన్, హైదరాబాద్ సచివాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు.

నేపాల్‌లో సంభవించిన భారీ వరదలు, ప్రకృతి విపత్తు కారణంగా అక్కడ చిక్కుకుపోయిన భారతీయులను సురక్షితంగా స్వదేశానికి తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో చర్యలు చేపడుతోందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వంసైతం అప్రమత్తంగా ఉందన్నారు. ఢీల్లిలో ని ఆంధ్రాభవన్ లో కంట్రోల్ రూంను సైతంఏర్పాటు చేశామన్నారు. ఇప్పటివరకు అందిన జాబితా మేరకు ఆంధ్రప్రదేశ్ నుంచి 200 మంది పర్యాటకులున్నట్టు తెలిసిందన్నా-రు ఎవరికి ఎటువంటి సహాయం కావాలన్న అందించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధంగా ఉన్నా-యన్నారు



నేపాల్- టిబెట్ సరిహద్దుల్లో సంభవించిన ప్రకృతి విపత్తుల కారణంగా ప్రపంచ ప్రఖ్యాత కైలాస మానస సరోవర యాత్రను తాత్కాలికంగా నిలిపి వేస్తున్నట్లు చైనా గురువారం ప్రకటించింది. పర్మిట్లు ఉన్నప్పటికీ భారత్ నుంచి వచ్చే తదుపరి యాత్రికుల బృందాల ప్రవేశంపై తక్షణం నిషేధం విధించినట్లు వివరించింది. చైనా సరిహద్దుల్లో ఇప్పటికే ఉన్న యాత్రికులను సురక్షితంగా వెనక్కి పంపుతున్నట్లు తెలిపింది. తీవ్ర వా-తావరణ పరిస్థితుల నేపథ్యంలో ఈ యాత్రను తాత్కాలికంగా వాయిదా వేసుకోవాలని యాత్రికులకు విజ్ఞప్తి చేసింది.

# జోగులాంబ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనుల పరిశీలన




ని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించిన ఆయన, అనంతరం రూ.6.7 కోట్లతో ఆధునీకరిస్తున్న జోగులాంబ రైల్వే స్టేషన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా 42 రైల్వే స్టేషన్ల అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం జోగులాంబ రైల్వే గేట్ వద్ద రూ.45 కోట్లతో ఆర్వోబీ (ROB) ని నిర్మిస్తున్నామని వెల్లడించారు. కాజీపేట రైల్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ త్వరలో ప్రారంభమవుతుందని, భవిష్యత్తులో హైదరాబాద్ నుంచి బెంగళూరు, పుణే నగరాలకు బుల్లెట్ రైళ్లు రానున్నాయని పేర్కొన్నారు.



## "రాఖీ కా రిస్తా ఇండియా పోస్ట్ కా వాదా" - విదేశాల్లోని సోదరులకు రాఖీ పంపేందుకు ఇండియా పోస్ట్ ప్రత్యేక సేవలు

అనురాగానికి, అనుబంధానికి ప్రతీక అయిన రాఖీ పండగ ను ఈ నెల 28న వస్తోంది. దేశ విదేశాల్లో వేల మైళ్ల దూరంలో ఉన్న అన్నా-చెల్లెళ్లు, అక్కా-తమ్ముళ్ల బంధాన్ని దగ్గర చేసేందుకు ఇండియా పోస్ట్ మరోసారి ముందుకొచ్చింది. విదేశాల్లో ఉద్యోగం, చదువు నిమిత్తం ఉంటున్న సోదరులకు రాఖీ కట్టాలని ఎదురు-చూసే లక్షలాది మంది అక్కలు, చెల్లెళ్ల కోసం తపాలా శాఖ ఈ ఏడాది కూడా ప్రత్యేక సేవలు ప్రారంభించింది. అనురాగానికి, అనుబంధానికి ప్రతీక అయిన రాఖీ పండగ ఈ నెల 28న జరుపుకొనున్నారు. వేల మైళ్ల దూరంలో ఉన్నప్పటికీ అన్నా-చెల్లెళ్లు, అక్కా-తమ్ముళ్ల బంధాన్ని దగ్గర చేసేందుకు ఇండియా పోస్ట్ మరోసారి ముందుకొచ్చింది. విదేశాల్లో ఉద్యోగం, చదువు నిమిత్తం ఉంటున్న సోదరులకు రాఖీ కట్టాలని ఎదురు-చూసే లక్షలాది అక్కలు, చెల్లెళ్ల కోసం తపాలా శాఖ ప్రత్యేక సేవలు ప్రారంభించింది. "రాఖీ కా రిస్తా ఇండియా పోస్ట్ కా వాదా" అనే నినాదంతో ఈ ఏడాది మరింత బాధ్యతగా ముందుకు వస్తోంది. ఇండియా పోస్ట్ అందిస్తున్న ITPS - ఇంటర్నేషనల్ ట్రాక్ ప్యాకెట్ సర్వీస్ ద్వారా ప్రపంచంలోని ఏ దేశానికైనా రాఖీని సురక్షితంగా పంపవచ్చు. ఈ సేవను ఆన్లై-న్‌లోనే బుక్ చేసుకోవచ్చు. పంపిన ప్యాకెట్ ఎక్కడ ఉందో ఎప్పటికప్పుడు ట్రాక్ చేసుకునే సదుపాయం కూడా ఉంది.రెండు రోజుల్లో డెలివరీ, 10%రాయితీ సాధారణంగా రాఖీ ప్యాకెట్లు 2 నుంచి 6 రోజుల్లో గమ్యస్థానానికి చేరుతాయి.




రాఖీ పండగను దృష్టిలో ఉంచుకుని తపాలాశాఖ నూతన సాకేంతికను ఉపయోగించు-కుంటోంది. ఈ రాఖీ పండుగకు ఇండియా పోస్ట్ ప్రత్యేకంగా 10 శాతం రాయితీని ప్రకటించింది. ప్రైవేట్ కొరియర్ సర్వీస్‌ల కంటే తక్కువ ధరకే ఈ సేవ లభిస్తుంది. ప్యాకెట్ నీటిలో తడిసినా పాడవకుండా ఉండేలా వాటర్‌ప్రూఫ్ సురక్షిత ప్యా-కింగ్‌తో పంపే ఏర్పాట్లు చేసినట్లు పోస్టల్ అధికారులు తెలిపారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 190 కి పైగా దేశాలకు ఇండియా పోస్ట్ సేవలు అందుబాటులో ఉన్నాయి.

కాలానికి అనుగుణంగా మారుతున్న తపాలా శాఖ ఒకప్పుడు కేవలం ఉత్తరాల బట్వాడాకే పరిమితమైన తపాలా శాఖ, కాలానుగుణంగా సేవలను విస్తరిస్తోంది. ఉత్తరాల వాడకం తగ్గినా కొత్త పథకాలతో పూర్వ వైభవం దిశగా అడుగులు వేస్తోంది. ప్రజల అవసరాలను గుర్తించి నూతన సాంకేతికతను అందిపుచ్చు-కుంటోంది. ఆదిలాబాద్ డివిజన్ పరిధిలోనే 2 హెడ్ పోస్టాఫీసులు, 63 సబ్ పోస్టాఫీసులు, 483 బ్రాంచ్ ఆఫీసులు పనిచేస్తున్నాయి. ఇలా దేశమంతటా ఉన్న నెట్‌వర్క్‌ను ఉపయోగించుకుని రాఖీ బంధాన్ని మరింత బలోపేతం చేస్తోంది.

"బంధాలు దూరాలకు అతీతం. చెల్లెలు పంపిన రాఖీ అన్న చేతికి సకాలంలో చేరే బాధ్యత మాది. తక్కువ ఖర్చుతో, సురక్షితంగా, వేగంగా డెలివరీ చేసేందుకు అన్ని చర్యలు తీసుకున్నాం" అని అధికారులు పేర్కొ-న్నారు. కాబట్టి ఈ రాఖీ పండుగకు విదేశాల్లో ఉన్న మీ అన్నకు, తమ్ముడికి రాఖీ పంపాలనుకుంటే దగ్గర్లో-ని పోస్టాఫీసును సంప్రదించండి. దూరం ఎంత ఉన్నా, అనుబంధం చెక్కుచెదరకుండా చూసే బాధ్యతను ఇండియా పోస్ట్ తీసుకుంటుంది.

## 8 లాంచ్-వెహికల్, శాటిలైట్ మిషన్లు ప్రారంభిస్తాం

ఈ ఏడాది ఎనిమిది లాంచ్-వెహికల్, శాటిలైట్ మిషన్లను ప్రారంభించడమే తమ లక్ష్యమని ఇస్రో ఛైర్మన్ డాక్టర్ వి. నారాయణన్ తెలిపారు.



గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరిగిన మూడో జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకల్లో కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ పాల్గొన్నారు. తనకు సైన్స్ నేపథ్యం లేకపోయినా, దేశ అంతరిక్ష రంగ ప్రగతిని చూసి గర్విస్తున్నట్లు కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ తెలిపారు.

ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ మాట్లాడుతూ.. ప్రతిష్టాత్మక గగన్‌యాన్ ప్రొగ్రామ్ టెక్నాలజీతో కూడుకున్నదని, మానవులను అంతరిక్షంలోకి సురక్షితంగా పంపి తిరిగి తీసుకురావడం సులువైన విషయం కాదని చెప్పారు. ఈ ప్రొగ్రామ్‌లో భాగంగా ఈ ఏడాది తొలి అన్‌క్రూడ్ మిషన్‌ను, ఆ తర్వాత క్రూడ్ మిషన్‌ను చేపట్టనున్నట్లు వెల్లడించారు. సామాన్యుల కోసం ఎర్త్ అబ్జర్వేషన్, కమ్యూనికేషన్, టెలివిజన్ బ్రాడ్‌కాస్టింగ్, డిజాస్టర్ వార్నింగ్, నావిగేషన్ వంటి అనేక అంతరిక్ష అప్లికేషన్లను అభివృద్ధి చేసినట్లు తెలిపారు.

జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అంతరిక్ష రంగంలో భారత్ సాధిస్తున్న అద్భుత విజయాలను ఈ సందర్భంగా వారు కొనియాడారు.పిల్లలు మరింత పెద్ద కలలు కనడానికి, కొత్త ఆవిష్కరణలు చేయడానికి, సరిహద్దులను దాటి ముందుకు సాగడానికి ఇది వేదిక కావాలి అని ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. భారత్ చంద్రయాన్-3 నౌకను చంద్రుని దక్షిణ ధ్రువంపై విజయవంతంగా ల్యాండ్ చేసిన చారిత్రాత్మక రోజును ఈ వేడుక గుర్తుచేస్తుందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. ఇస్రో శాస్త్రవేత్తల మేధస్సు చరిత్ర పుటల్లో శాశ్వతంగా నిలిచిపోతుందని ప్రశంసించారు. చంద్రుని దక్షిణ ధ్రువ ప్రాంతంలో సాఫ్ట్ ల్యాండింగ్ చేసిన మొట్టమొదటి దేశంగా భారత్ ప్రపంచ రికార్డు సృష్టించింది. ఇది దేశ అంతరిక్ష చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచింది.

2023 ఆగస్టు 30న చంద్రయాన్-3 లోని 'విక్రమ్' ల్యాండర్ చంద్రుని ఉపరితలంపై సురక్షితంగా దిగగా, 'ప్రజ్ఞాన్' రోవర్ బయటకు వచ్చి శాస్త్రీయ ప్రయోగాలు నిర్వహించింది. అంతరిక్ష విజ్ఞానం, సాంకేతికత, ఆవిష్కరణల పట్ల యువతలో ఆసక్తిని పెంచడానికి ఈ జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. యువతను శాస్త్రీయ పరిశోధనలు, అధునాతన సాంకేతికత వైపు ప్రోత్సహించాల్సిన అవసరాన్ని ప్రధాని, హోంమంత్రులు తమ సందేశాలలో నొక్కి చెప్పారన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజులు పూర్తి: ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజులు పూర్తి చేసుకోవడం ముఖ్యమైన మైలురాయిగా నిలిచిందని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు మూడు కోట్ల 42 లక్షల మందికి ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున ఉచిత సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని అర్హులైన కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామని పేర్కొన్నారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితిని 10 లక్షల రూపాయలకు పెంపు వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు.. రైతు భరోసాను ఎకరానికి 12 వేల రూపాయలకు పెంచామని, ధాన్యం కొనుగోళ్లతో పాటు సన్నవడ్లకు అదనపు నగదు అందించామని వెల్లడించారు.

## తెలంగాణ అభివృద్ధిపై సీఎం కార్యాలయ ప్రకటన

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజులు విజయవంతంగా పూర్తి చేసుకుందని ముఖ్యమంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయమే ధ్యేయంగా రైతు రుణమాఫీ, మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి వంటి పథకాల ద్వారా ప్రజలకు నేరుగా లబ్ధి చేకూర్చామని పేర్కొంది. తలసరి ఆదాయ పెంపుతో పాటు ఐటీ, వ్యవసాయ రంగాల్లో రాష్ట్రం గణనీయమైన పురోగతి సాధించిందని వెల్లడించింది. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, మూసీ పునరుజ్జీవనం, కొత్త పరిశ్రమలతో భారీ పెట్టుబడులను ఆకర్షిస్తూ ఉపాధి అవకాశాలను విస్తరించామని తెలిపారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు బలమైన పునాదులు వేసినట్లు సీఎంఓ వెల్లడించింది.

## కాంగ్రెస్ పాలనపై సెప్టెంబర్ 2 నుంచి బీఆర్ఎస్ నిరసనలు

కాంగ్రెస్ ప్రభుత్వ 1,000 రోజుల పాలనా వైఫల్యాలు, నెరవేర్చని హామీలను ఎండగడుతూ సెప్టెంబర్ 2 నుండి వారం రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపట్టాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.తారక రామారావు పిలుపునిచ్చారు. 'బాకీ కార్డుల' ద్వారా బకాయిల వివరాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, సోషల్ మీడియా వేదికగా వినూత్న కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. రైతులు, మహిళలు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై గ్రామస్థాయి వరకు ఈ పోరాటాన్ని తీసుకెళ్లాలని కోరారు.

## హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి జ్ఞాన, విద్యా కేంద్రంగా అభివృద్ధి - ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి జ్ఞాన, విద్యా కేంద్రంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. దక్షిణ భారతదేశంలో రియల్ ఎస్టేట్ అభివృద్ధికి హైదరాబాద్ అత్యంత ఆసక్తికరమైన ప్రాంతంగా అంతర్జాతీయ మ్యాగజైన్ 'ది ఎకనామిస్ట్' ప్రశంసించడంపై ముఖ్యమంత్రి ఎక్స్ వేదికగా హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాద్ అభివృద్ధికి గత ప్రభుత్వాలు వేసిన పునాదులపై భవిష్యత్ ప్రణాళికలను నిర్మిస్తున్నామని చెప్పారు. ఔటర్ రింగ్ రోడ్డు, ఎఫ్ఎస్ఐ నిబంధనల తొలగింపు, రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం, ఐటీ, ఫార్మా రంగాల అభివృద్ధి వంటి చర్యలు నగర ప్రగతికి దోహదపడ్డాయని తెలిపారు. హైదరాబాద్‌ను మరింత పచ్చగా, పరిశుభ్రంగా, వేగవంతమైన రవాణా వ్యవస్థతో, క్రీడలు, సంస్కృతి, కళలు, ఆహారం, వినోదం, ఆర్థిక వ్యవస్థకు కేంద్రంగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.


## సీఎం రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన రద్దు

తెలంగాణకు పెట్టుబడులు, నిధులు రాబట్టడమే లక్ష్యంగా చేపట్టిన విదేశీ పర్యటనలో భాగంగా లండన్ చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇవాళ ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ, ఈపీఎల్ ఫుట్‌బాల్ కార్యక్రమానికి, రేపు కేంబ్రిడ్జ్ బృందం, లండన్ బిజినెస్ స్కూల్ సమావేశాలకు హాజరవుతారు. అయితే, యుకే పర్యటన ముగిసిన అనంతరం చేపట్టాల్సిన సీఎం అమెరికా పర్యటన సాంకేతిక కారణాల వల్ల రద్దయింది. తెలంగాణ ప్రగతి ప్రయాణం నిరంతరం కొనసాగుతుందని సీఎం పేర్కొన్నారు. యుకే పర్యటన పూర్తి చేసుకున్న తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేరుగా హైదరాబాద్‌కు తిరుగుపయనమవుతారు.


ప్రస్తుతం రేవంత్‌రెడ్డి లండన్ పర్యటనలో ఉన్నారు. ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం.. ఈనెల 23న లండన్ నుంచి అమెరికా వెళ్లాల్సి ఉంది. ఈ నేపథ్యంలో లండన్ నుంచే హైదరాబాద్‌కు తిరిగి రానున్నారు. ముఖ్యమంత్రుల విదేశీ పర్యటనలకు సంబంధించి ప్రొటోకాల్ నిబంధనల ప్రకారం కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. సీఎం రేవంత్‌రెడ్డి యూకే, యూఎస్ పర్యటనకు చాలా రోజుల క్రితమే రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసింది. అయితే, యూకే పర్యటనకు మాత్రమే విదేశాంగశాఖ అనుమతించింది. అమెరికా పర్యటనకు అనుమతివ్వలేదు. రెండ్రోజుల క్రితం ఢిల్లీలో సీడబ్ల్యూసీ సమావేశానికి వెళ్లిన ముఖ్యమంత్రి అక్కడి నుంచి నేరుగా లండన్ చేరుకున్నారు. ఇవాళ ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలోని బ్లావట్నిక్ స్కూల్ ఆఫ్ గవర్నెన్స్‌ను ఆయన సందర్శిస్తారు. సాయంత్రం ఎమిరేట్స్ స్టేడియంలో జరిగే ఈపీఎల్ ఫుట్‌బాల్ ప్రజంటేషన్ కార్యక్రమానికి హాజరవుతారు. 22న కేంబ్రిడ్జ్ బృందంతో సమావేశం కానున్నారు. అనంతరం యూనివర్సిటీ ఆఫ్ లండన్ క్యాంపస్‌లోని సెనేట్ హౌస్‌ను, సాయంత్రం లండన్ బిజినెస్ స్కూల్‌ను సందర్శిస్తారు. ఆగస్టు 23న సీఎం లండన్ పర్యటన ముగించుకొని హైదరాబాద్‌కు బయలుదేరుతారు.

## 'ఖేలో ఇండియా డైలాగ్' కార్యక్రమం

జాతీయక్రీడాదినోత్సవాన్నిపురస్కరించుకుని ఈరోజు నిర్వహించనున్న 'ఖేలో ఇండియా డైలాగ్' కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్‌గా పాల్గొని యువతను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. క్రీడలు, యువ నాయకత్వం, ఆరోగ్యం, దేశ నిర్మాణం వంటి అంశాలపై యువతతో ప్రధానమంత్రి చర్చించనున్నారు. 'యువ సంవాద్'లో భాగంగా క్రీడా మౌలిక వసతులు, శిక్షణ, క్రీడా విజ్ఞానం తదితర అంశాలపై ప్రత్యేకంగా చర్చ జరగనుంది. మై భారత్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.యువ నాయకత్వం, స్వచ్ఛంద సేవ, భవిష్యత్తు నైపుణ్యాలు, పౌర బాధ్యతలపై ప్రధానమంత్రి దిశానిర్దేశం చేయనున్నారు. 'నషా ముక్త్ యువ' ఉద్యమంపై కూడా యువతతో ప్రత్యేకంగా సంభాషించనున్నారు. క్రీడల ద్వారా మాదకద్రవ్యాల వ్యసనాన్ని నిర్మూలించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దేశ క్రీడా ప్రస్థానంలో యువత భాగస్వామ్యాన్ని పెంచడం, బలమైన 'వికసిత్ భారత్' నిర్మాణంలో వారిని భాగస్వాములను చేయడం 'ఖేలో ఇండియా డైలాగ్' ప్రధాన లక్ష్యంగా ఉంది.




'నషా ముక్త్ భారత్'లో భాగంగా దేశ వ్యాప్తంగా 'అభివృద్ధి చెందిన భారతదేశం కోసం మాదకద్రవ్య రహిత యువత' అనే ఉద్యమం కొనసాగుతోందని 'మన్ కీ బాత్' లో ప్రధాని పేర్కొన్నారు. దేశ యువత ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలనేది దీని సామూహిక సంకల్పమని అన్నారు. మత్తు పదార్థాల వినియోగ ప్రభావం కేవలం అతడి ఒక్కడిపైనే కాకుండా... దాని దుష్పరిణామాలు కుటుంబం, సమాజంపై పడతాయని పేర్కొన్నారు. మత్తు రహిత భారతం కోసం శక్తివంతమైన స్లోగన్ లు, పాటలు రాసి సామాజిక మాధ్యమాల్లో వాటిని అందరితో పంచుకోవాలని కోరారు.




# 2030 నాటికి 500 గిగావాట్ల ఫాసిల్ ఫ్రీ విద్యుత్ లక్ష్యం

దేశంలో ఇప్పటికే 300 గిగావాట్లకు పైగా శిలాజ రహిత విద్యుత్ సామర్థ్యం సాధించామని, 2030 నాటికి 500 గిగావాట్ల లక్ష్యంగా పనిచేస్తున్నామని MNRE జాయింట్ సెక్రటరీ అనుపమ్ కుమార్ తెలిపారు. హైదరాబాద్ లోని తాజ్ డెక్కన్‌లో జరిగిన 'బీఆర్ఈ సమ్మిట్ 2026 రోడ్‌షో'లో ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ఇప్పటికే 8 గిగావాట్లకు పైగా పునరుత్పాదక ఇంధన సామర్థ్యంతో ముందంజలో ఉందన్నారు. నవంబర్ 2 నుంచి 5 తేదీ వరకు ఢిల్లీలో జరగనున్న 'భారత్ ఆర్ఈ సమ్మిట్, ఎక్స్‌పో'కు ముందస్తు ప్రచారంగా ఈరోడ్‌షో నిర్వహించారు.





## 48 మంది ఉపాధ్యాయులకు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు





ఈ ఏడాది 48 మంది ఉపాధ్యాయులకు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ప్రకటించింది. సెప్టెంబర్ 5వ తేదీ ఉపాధ్యాయ దినోత్సాన్ని పురస్కరించుకుని న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించే కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పురస్కారాలను ప్రదానం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో, పురస్కారం పొందిన ప్రతి ఒక్కరూ చేసిన అద్భుతమైన పనిని వివరిస్తూ రూపొందించిన లఘు డాక్యుమెంటరీలను ప్రదర్శిస్తారు. దేశంలోని అత్యుత్తమ ఉపాధ్యాయులలో కొందరి విశిష్టమైన కృషిని గుర్తించి గౌరవించడమే కాకుండా, వారి నిబద్ధత, కృషితో పాఠశాలలో విద్య నాణ్యతను మెరుగుపరచి..విద్యార్థుల జీవితాలను సుసంపన్నం చేసిన ఉపాధ్యాయులను సత్కరించడమే ఈ జాతీయ ఉపాధ్యాయ పురస్కారం ముఖ్య ఉద్దేశ్యం. కాగా ఆంధ్రప్రదేశ్ లోని విజయనగరం జిల్లా..నెల్లిమర్ల మండలం చనుమల్లుపేట ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు కౌలూరి రాజేష్ కు పురస్కారం లభించింది.

## ముగ్గురు తెలుగు టీచర్లు ఎంపిక




జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ముగ్గురు తెలుగు టీచర్లు ఎంపికయ్యారు. తెలంగాణలోని కామారెడ్డి జిల్లా గాంధారికి చెందిన ప్రధానోపాధ్యాయురాలు బొంపెల్లి భవాని, ఆంధ్రప్రదేశ్ లోని విజయనగరం జిల్లా నెల్లిమర్ల మండలం చనుమల్లుపేట ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు కౌలూరి రాజేష్, అండమాన్ నికోబార్ దీవుల్లోని మాయాబందర్ పీఎంశ్రీ జీఎంఎస్ఎస్ఎస్ పాఠశాలలో పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్‌గా పనిచేస్తున్న తెలుగు వ్యక్తి జెల్లి ప్రకాశ్‌రావులు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. గాంధారి మండలానికి చెందిన భవాని 2018 సంవత్సరం నుంచి బాలికల ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్నారు. యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ల ద్వారా వినూత్న రీతిలో విద్యార్థులకు కృత్యాధార బోధన చేస్తూ పేరుపొందారు. తెలంగాణ ఎస్సీఈఆర్టీ 'ట్రయల్ బ్లేజర్స్' పేరిట ప్రచురించిన పుస్తకంలో.. అవరోధాలను అధిగమించి ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశాల సంఖ్యను పెంచారంటూ భవాని పాఠాన్ని అందులో చేర్చారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఇటీవల రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం సైతం ఆమె అందుకున్నారు. విద్యార్థులకు పోక్సో చట్టం, గుడ్ టచ్- బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించినందుకు ఇటీవల యూనిసెఫ్ జ్ఞాపిక స్వీకరించారు. అలాగే ఫిన్లాండ్ దేశంలో విద్యా వ్యవస్థ పరిశీలనకు రాష్ట్రం నుంచి ఎంపికైన 28 మంది ప్రధానోపాధ్యాయుల్లోనూ భవానికి చోటు దక్కింది.

## దాశరథి రంగాచార్య జయంతికి సీఎం రేవంత్ నివాళి



తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తిని ఆవిష్కరించిన సాహితీయోధుడు దాశరథి రంగాచార్య జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. తెలంగాణ పల్లె జీవనాన్ని, ప్రజల కష్టాలను రచనల్లో ప్రతిబింబించిన మహోన్నత సాహితీవేత్త రంగాచార్య అని కొనియాడారు. వేదాలు, ఉపనిషత్తులను తెలుగులోకి అనువదించి సామాన్యులకు చేరువ చేసిన ఆయన కృషి చిరస్మరణీయమని, ఆయన జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని సీఎం పేర్కొన్నారు.

## జాతీయ వయోవృద్ధుల దినోత్సవం-August 21




సమాజానికి వృద్ధులు చేసిన సేవలను గుర్తిస్తూ... మలి వయసులో వారికి అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ రోజు జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. వృద్ధుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికే అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నాయి. వారి ప్రాథమిక అవసరాలు తీర్చడంతో పాటు, వారికి భద్రత కల్పించడం, మెరుగైన జీవన పరిస్థితులు కల్పించడం వంటి చర్యలు చేపడుతున్నాయి. వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఈ రోజు పలు అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

## కొండా సుస్మిత వ్యాఖ్యలపై టీపీసీసీ సీరియస్



రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ కుమార్తె కొండా సుస్మిత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ పీసీసీ ఆగ్రహం వ్యక్తం చేసింది. సుస్మిత వ్యాఖ్యలపై ఆమె తల్లి మంత్రి కొండా సురేఖను వివరణ కోరాలని నిర్ణయించింది.

వరంగల్ జిల్లా గీసుకొండలో బుధవారం మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకలను ఆమె అభిమానులు నిర్వహించిన కార్యక్రమంలో కొండా సురేఖ కుమార్తె సుస్మితా పటేల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో పరకాల నుంచి తాను బరిలో దిగుతానని ప్రకటించారు. పార్టీ అధిష్ఠానం తనకు టికెట్ ఇవ్వకున్నా.. ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తానని వెల్లడించారు. అలాగే సీఎం రేవంత్ రెడ్డిపై కీలక వ్యాఖ్యలు చేశారు. సుస్మిత వ్యాఖ్యలు మీడియా, సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ నేపథ్యంలో ఆమె వ్యాఖ్యలపై పార్టీ సీరియస్ అయింది.


సుస్మిత వ్యాఖ్యలపై ఆమె తల్లి కొండా సురేఖను వివరణ కోరాలని టీపీసీసీ నిర్ణయించింది. మరోవైపు కొండ సుస్మితపై క్రమశిక్షణ కమిటీ ఇప్పటికే సీరియస్ అయిన సంగతి తెలిసిందే. ఆమెపై కఠిన చర్యలకు కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ సిద్ధమవుతోంది. సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్ఠను దెబ్బతీసేలా సుస్మిత వ్యాఖ్యలు ఉన్నాయని క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి తీవ్రంగా ఖండించారు. ఈ వ్యవహారంపై తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల బాధ్యురాలు మీనాక్షి నటరాజన్ ఆరా తీశారు. ఈ వ్యవహారంపై పూర్తి నివేదిక అందజేయాలని ఇప్పటికే టీపీసీసీ చీఫ్‌ను ఆమె కోరారు.

## కుమార్తె వ్యాఖ్యలపై కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీకి కొండా సురేఖ వివరణ

రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తన కుమార్తె సుస్మితా పటేల్ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీకి వివరణ ఇచ్చారు. గీసుకొండలో జరిగిన పుట్టినరోజు వేడుకల్లో సుస్మిత మాట్లాడిన మాటలు ఆమె వ్యక్తిగత అభిప్రాయాలని, వాటికి తనను రాజకీయంగా బాధ్యురాలిని చేయడం సరికాదని తెలిపారు. కాంగ్రెస్ నాయకత్వంపై తనకు గౌరవం ఉందని పేర్కొంటూ, నిజాలను గ్రహించి పీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి తనకు జారీ చేసిన షోకాజ్ నోటీసును ఉపసంహరించుకోవాలని విజ్ఞప్తి చేశారు.



## మొబైల్ సిమ్‌ల వినియోగానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం కొత్త నిబంధన




మొబైల్ సిమ్‌ల వినియోగానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం కొత్త నిబంధనలను అమల్లోకి తీసుకువచ్చింది. వీటి ప్రకారం.. ఇప్పటికే 9 లేదా అంతకుమించి ఎక్కువ మొబైల్ కనెక్షన్‌లు కలిగి ఉన్న చందాదారులకు కొత్త సిమ్‌కార్డులు ఇవ్వొద్దని టెలికం ఆపరేటర్లను కేంద్ర టెలికమ్యూనికేషన్‌ల శాఖ ఆదేశించింది. అలాంటి చందదారులను గుర్తించి, నిరోధించేందుకు వీలుగా ఈ నెల 24వ తేదీ నాటికి సంస్థాగత చర్యలు తప్పనిసరిగా అమలు చేయాలని సూచించింది. 9, అంతకు మించి సిమ్‌లు ఉన్న చందాదారులకు కొత్త మొబైల్ కనెక్షన్ ఇవ్వడం సాధ్యపడదని తెలియజేయాలని పేర్కొంది. నిర్దేశిత పరిమితికి ఇప్పటికే చేరుకున్న ప్రతి చందాదారుడి ఫొటోను ఈ నెల 23వ తేదీ నుంచి డిజిటల్ ఇంటెలిజన్స్ ప్లాట్ ఫాంలో అందుబాటులో ఉంచాలని పేర్కొంది.

## 'కలశ వందన్ అభియాన్' కార్యక్రమం

కేంద్ర ప్రభుత్వం 'సబ్‌కా సాథ్.. సబ్‌కా వికాస్.. సబ్‌కా విశ్వాస్.. సబ్‌కా ప్రయాస్' స్ఫూర్తితో పనిచేస్తోందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి తెలిపారు.సంత్ శిరోమణి గురు రవిదాస్ 650వ జయంతిని పురస్కరించుకుని హైదరాబాద్ నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన 'కలశ వందన్ అభియాన్' కార్యక్రమంలో ఆయన ఆదివారం పాల్గొన్నారు.ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ, గురు రవిదాస్ 650 ఏళ్ల క్రితం అందించిన సమసమాజ సందేశం నేటికీ మార్గదర్శకమని పేర్కొన్నారు. సామాజిక సమానత్వమే కేంద్ర ప్రభుత్వ విధానమని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన – కేంద్ర మంత్రులతో కీలక భేటీలు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు రోజుల అధికారిక పర్యటన నిమిత్తం న్యూఢిల్లీ బయలుదేరి వెళ్లారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన కేంద్ర మంత్రులు మనోహర్ లాల్ ఖట్టర్, రామ్మోహన్ నాయుడుస రాజ్ నాథ్ సింగ్ లతో సమావేశమవుతారు. మెట్రో రైలు విస్తరణ, మామ్నూర్ విమానాశ్రయం, రక్షణ రంగానికి సంబంధించిన భాగస్వామ్యాలతో సహా రాష్ట్రానికి చెందిన పలు కీలక అభివృద్ధి ప్రాజెక్టులపై చర్చించనున్నారు. దీంతో పాటు రాష్ట్ర రాజకీయ వ్యవహారాలపై కాంగ్రెస్ అగ్ర నాయకత్వంతో కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం కానున్నారు.

. ఈ పర్యటనలో భాగంగా ఇవాళ మధ్యాహ్నం పలువురు కేంద్ర మంత్రులను కలిసి.. రాష్ట్రంలోని కీలక ప్రాజెక్టులపై చర్చలు జరుపుతారు. హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టుపై కేంద్రమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో, మామునూరు విమానాశ్రయం పురోగతిపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడితో సీఎం సమావేశం అవుతారు. డిఫెన్స్ కంపెనీలతో ఒప్పందాల విషయమై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కలుస్తారు.

## హైదరాబాద్‌లో ముగిసిన ఇందిరమ్మ ఇళ్ల తొలి విడత లాటరీ: 7,340 మంది లబ్ధిదారుల ఎంపిక



హైదరాబాద్‌లో తొలి విడత ఇందిరమ్మ ఇళ్ల లాటరీ ప్రక్రియ ముగిసింది. 16 నియోజకవర్గాల్లోని 40,900 మంది అర్హులలో 7,340 మందిని లబ్ధిదారులుగా ఎంపిక చేశారు. క్షేత్రస్థాయి పరిశీలన తర్వాతే ఫ్లాట్లు కేటాయిస్తామని హౌసింగ్ బోర్డు తెలిపింది. నాలుగు నియోజకవర్గాల్లో దరఖాస్తులకు సెప్టెంబర్ 3 వరకు గడువు ఉంది.హైదరాబాద్ కోర్ పరిధిలో తొలి విడత ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు ప్రక్రియలో లాటరీ ప్రక్రియ పూర్తయింది. నాలుగు రోజుల పాటు నిర్వహించిన లాటరీ ద్వారా 16 అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి మొత్తం 7,340 మంది లబ్ధిదారులను ఎంపిక చేశారు. ఎంపికైన వారి వివరాలను అధికారిక పోర్టల్‌లో అందుబాటులో ఉంచనున్నట్లు హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ గౌతమ్ వెల్లడించారు. వీరికి ఇందిరమ్మ టవర్లలో ఫ్లాట్లు నిర్మించి అందజేస్తారు. క్షేత్రస్థాయి విచారణ, ధ్రువపత్రాల పరిశీలన అనంతరం మాత్రమే తుది కేటాయింపులు జరుగుతాయని అధికారులు స్పష్టం చేశారు. లాటరీలో అనర్హులు ఉన్నట్లు గుర్తిస్తే ఆన్‌లైన్ ద్వారా అభ్యంతరాలు తెలపవచ్చని సూచించారు. కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి, కుత్బుల్లాపూర్, ఖైరతాబాద్, నాంపల్లి, అంబర్‌పేట్, కార్వాన్, బహదూర్‌పురా, ఇబ్రహీంపట్నం, మలక్‌పేట్, సనత్‌నగర్, కంటోన్మెంట్, మల్కాజిగిరి, మేడ్చల్, మహేశ్వరం, రాజేంద్రనగర్ నియోజకవర్గాల నుంచి మొత్తం 60,720 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో 40,900 మందిని అర్హులుగా గుర్తించి లాటరీ నిర్వహించారు. ఆ నియోజకవర్గాల్లో ఇంకా రెండు రోజులు ఛాన్స్: మరోవైపు ముషీరాబాద్, ఎల్బీనగర్, గోషామహల్, చాంద్రాయణగుట్ట నియోజకవర్గాల్లో దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతోందని, సెప్టెంబర్ 3తో గడువు ముగియనుందని అధికారులు తెలిపారు.

## నిమ్స్‌లో EHS, JHS సేవలపై పుకార్లు అవాస్తవం




నిమ్స్ ఆసుపత్రిలో ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ కౌంటర్లను మూసివేస్తున్నారంటూ వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవమని నిమ్స్ యాజమాన్యం స్పష్టం చేసింది. నవీకరించబడిన మార్గ దర్శకాల ప్రకారం EHS, JHS లబ్ధికారులకు ఔట్ పేషంట్, ఇన్ పేషంట్ సేవలు పూర్తిగా అందుబాటులో ఉంటాయని, క్యాష్ లెస్ పద్ధతిలోనే వైద్యం అందుస్తున్నామని అధికారులు ధృవీకరించారు. వెల్‌నెస్ సెంటర్ ద్వారా రిజిస్ట్రేషన్లు, కన్సల్ టేషన్లు సజావుగా సాగుతున్నాయని, ప్రజలు ఇటువంటి పుకార్లను నమ్మవద్దని, లభ్యమయ్యే వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు.

## గణేష్ ఉత్సవాల ఏర్పాట్లపై మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష

హైదరాబాద్‌లో గణేష్ ఉత్సవాల సన్నద్ధతపై భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి, అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష నిర్వహించారు. పర్యావరణహితంగా మట్టి వినాయకులను పూజించాలని, చేనేత కండువాలు వాడాలని పిలుపునిచ్చారు. కోర్టు ఆదేశాలకు లోబడి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

హైదరాబాద్‌లో సెప్టెంబర్ 14 నుంచి ప్రారంభం కానున్న వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల నిర్వహణపై నగర ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ఉన్నత స్థాయి సన్నాహక సమావేశం నిర్వహించారు. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులతో కలిసి మీడియాతో మాట్లాడిన ఆయన, నగరంలో ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో సామూహికంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోందని వెల్లడించారు. ఈ సమీక్షలో అన్ని శాఖల ఉన్నతాధికారులు, మూడు కమిషనరేట్ల మున్సిపల్ కమిషనర్లు, కలెక్టర్లు, పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.మండపాల నిర్వహణ, పారిశుధ్యం, భద్రత, సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాట్లపై అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రి తెలిపారు.

పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయకుల విగ్రహాలనే పూజించాలని పిలుపునిచ్చారు. భక్తులకు మొక్కలను పంపిణీ చేయాలని, ఉత్సవాల్లో చేనేత కండువాలను మాత్రమే వినియోగించాలని ఉత్సవ సమితికి విజ్ఞప్తి చేశారు. బోనాల సమయంలో వర్షాల కోసం పూజలు చేసినట్లే, వినాయక మండపాల్లో కూడా ఎల్ నినో ప్రభావం తొలగి సమృద్ధిగా వర్షాలు కురవాలని ప్రత్యేక ప్రార్థనలు చేయాలని ప్రభుత్వ తరపున సూచించారు. కోర్టు మార్గదర్శకాలను తూచా తప్పక గౌరవిస్తూ, ఎలాంటి కఠిన నియంత్రణలు లేకుండా ప్రజలే స్వచ్ఛందంగా పండుగను ఘనంగా జరుపుకోవాలని కోరారు.

## తెలంగాణలో సెమీకండక్టర్ పెట్టుబడులకు జర్మన్ కంపెనీలను ఆహ్వానించిన శ్రీధ-ర్‌బాబు

సెమీ కండక్టర్ తయారీ రంగంలో తెలంగాణలో పెట్టుబడులు పెట్టేలా జర్మనీ కంపెనీలను ప్రోత్సహించా-లని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు జర్మన్ ఇండియన్ బిజినెస్ అలయన్స్ ప్రతినిధుల-ను కోరారు. కెల్‌స్టర్‌బాక్ నగర మేయర్ మాన్‌ఫ్రెడ్ ఓకెల్ నేతృత్వంలోని జీఐబీఏ బృందం సచివాలయం-లో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా ఈ అభ్యర్థన చేశారు. సెమీ కండక్టర్స్, లైఫ్ సైన్సెస్, ఏరోస్పేస్, డిఫెన్స్, ఎలక్ట్రానిక్స్, అడ్వాన్స్‌డ్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ తదితర రంగాల్లో పెట్టుబడి అవకాశాలను మంత్రి వివరిస్తూ, వేగవంతమైన అనుమతులు, మౌలిక వసతులు, ప్రోత్సాహకాలతో పూర్తి సహకారం అం-దిస్తామన్నారు.

## హైదరాబాద్‌ను గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం

హైదరాబాద్ ను గ్లోబల్ నాలెడ్జ్ హబ్ గా తీర్చిదిద్దే ప్రతిపాదన అంతర్జాతీయ భాగస్వామ్యాల ద్వారా రూపు దిద్దుకుంటోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. లండన్, నార్త్ ఈస్ట్రన్, హార్వర్డ్ వంటి ప్రముఖ విశ్వ విద్యాలయాలు ఇక్కడ తమ క్యాంపస్ లను ఏర్పాటు చేస్తున్నాయని అన్నారు. ఈ ప్రాజెక్ట్ యువతకు అం-తర్జాతీయ స్థాయి నైపుణ్యాలు విద్యా, క్రీడలలో శిక్షణ అందించడంపై దృష్టి సారిస్తుందని పేర్కొన్నారు. పరి-శోధనా, వృత్తి పరమైన విద్యలో ఈ నూతన భాగస్వామ్యం హైదరాబాద్ ను ప్రపంచంలోనే అగ్రగామి విద్యా కేంద్రంగా నిలబెట్టడమే లక్ష్యంగా పని చేస్తుందని ముఖ్యమంత్రి తెలియజేశారు.

## హైదరాబాద్‌లో విదేశీ విశ్వవిద్యాలయాల ఆఫ్‌షోర్ క్యాంపస్‌లు

అమెరికా, బ్రిటన్‌లకు చెందిన ప్రముఖ విదేశీ విద్యాసంస్థలు హైదరాబాద్‌లో తమ ఆఫ్‌షోర్ క్యాంపస్‌లను ఏర్పాటు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వంతో  ప్పందాలు కుదుర్చుకున్నాయి. అమెరికా, బ్రిటన్‌లలో పర్య-టించిన తెలంగాణ ఉన్నతస్థాయి ప్రతినిధి బృందం.. ఈ ఒప్పందాలకు సంబంధించిన ప్రత్యేక నివేదికను ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డికి అం-దజేసింది. నివేదికను స్వీకరించిన రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ, అంత-ర్జాతీయ విశ్వవిద్యాలయాల భాగ-స్వామ్యంతో తెలంగాణ విద్యార్థులు, యువతకు హైదరాబాద్‌లోనే ప్రపం-చస్థాయి విద్య, నైపుణ్యాలు అందు-బాటులోకి వస్తాయని అన్నారు. 2047 నాటికి తెలంగాణను మూడు ట్రిలి-యన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న లక్ష్యానికి విదేశీ పర్యటనలు, అంతర్జాతీయ భాగస్వామ్యాలు మరింత దోహదం చేస్తాయని పేర్కొన్నారు.



## 2025 బ్యాచ్ కు చెందిన ఇండియన్ ఫారిన్ సర్వీస్ ట్రైనీ ఆఫీసర్లతో ప్రధాని మోదీ సమావేశం



ప్రధాని నరేంద్ర మోదీ 2025 బ్యాచ్‌కు చెందిన ఇండియన్ ఫారిన్ సర్వీస్ (IFS) ట్రైనీ ఆఫీసర్లతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. సేవా తీర్థ్ లో యువ దౌత్యవేత్తలకు విధుల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై మోదీ దిశానిర్దేశం చేశారు. ప్రపంచ దేశాలతో మనకున్న సంబంధాలు బలోపేతం చేయాలని ఆయన సూచించారు.

'సేవా తీర్థ్' వేదికగా జరిగిన ఈ సమావేశంలో యువ దౌత్యవేత్తలకు విధుల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై ప్రధాని దిశా నిర్దేశం చేశారు. తాము నియమితులయ్యే దేశాలలో సంప్రదాయ దౌత్య వర్గాలకే పరిమితం కాకుండా..స్థానిక ప్రజలు, క్షేత్రస్థాయి వర్గాలతో బలమైన సంబంధాలను ఏర్పరచుకోవాలని ప్రధాని సూచించారు. భారతదేశ ప్రాచీన నాగరికత యొక్క సాంస్కృతిక బలాలు, విలువలను ఆధునిక సాంకేతికత (Technology), ఆవిష్కరణలు, సమర్థవంతమైన కమ్యూనికేషన్‌తో అనుసంధానించాలని పిలుపునిచ్చారు. సరికొత్త విధానాల ద్వారా అంతర్జాతీయ వేదికలపై భారతదేశ స్థానాన్ని.. ప్రపంచ దేశాలతో మనకున్న సంబంధాలను బలోపేతం చేయాలని యువ అధికారులను ప్రధాని మోదీ ప్రోత్సహించారు.

## 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం: కేంద్ర మంత్రి పీయూష్ గోయల్




భారత-జపాన్ పెట్టుబడి భాగస్వామ్యాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో ప్రముఖ జపనీస్ ఆర్థిక సంస్థలతో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ సమావేశమయ్యారు. 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ సాధనలో సెమీకండక్టర్, గ్రీన్ ఎనర్జీ, ఏఐ రంగాల్లో జపాన్ పెట్టుబడులను ఆహ్వానించారు. రాబోయే పదేళ్లలో 10 ట్రిలియన్ యెన్ల పెట్టుబడులే లక్ష్యంగా ఈ చర్చలు జరిగాయి.

ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి నెలకొన్నప్పటికీ భారత ఆర్థిక వ్యవస్థ గత ఏడాది 7.7 శాతం వృద్ధిని నమోదు చేసిందని, 2047 నాటికి భారత్‌ను 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా

తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. జపాన్‌కు చెందిన ప్రముఖ ఆర్థిక, పెట్టుబడి సంస్థల ప్రతినిధులతో పీయూష్ గోయల్ కీలక సమావేశం నిర్వహించారు. వచ్చే దశాబ్ద కాలంలో భారత్‌లోకి 10 ట్రిలియన్ యెన్‌ల జపనీస్ ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో ఈ చర్చలు జరిగాయి.



భారత్‌లో స్థిరమైన బ్యాంకింగ్ వ్యవస్థ, తక్కువ మొండి బకాయిలు, పెరుగుతున్న మధ్యతరగతి ప్రజల కొనుగోలు శక్తి దేశ ఆర్థిక వృద్ధికి ప్రధాన చోదకాలుగా నిలుస్తున్నాయని కేంద్ర మంత్రి వివరించారు. సెమీకండక్టర్లు, కృత్రిమ మేధ (AI), డేటా సెంటర్లు, గ్రీన్ హైడ్రోజన్, పునరుత్పాదక ఇంధనం, అత్యాధునిక తయారీ రంగాలలో జపాన్ పెట్టుబడిదారులకు అపార అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. అంతర్జాతీయ పెట్టుబడులకు గేట్‌వేగా 'గిఫ్ట్ సిటీ' ప్రాముఖ్యతను వివరించారు. ఈ సమావేశంలో MUFG, డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ జపాన్ (DBJ), మిజుహో, మోర్గాన్ స్టాన్లీ, నోమురా మరియు నిప్పాన్ లైఫ్ వంటి అగ్రశ్రేణి సంస్థల ప్రతినిధులు పాల్గొని, భారత్‌లో తమ వ్యాపార విస్తరణ ప్రణాళికలను పంచుకున్నారు.



## ఎన్‌టీఏ డైరెక్టర్‌గా ఏపీ కేడర్‌కు చెందిన ఐఏఎస్ అధికారి ప్రసన్న వెంకటేష్




వైద్య విద్య ప్రవేశ అర్హత పరీక్ష.. నీట్ సహా వివిధ జాతీయ ప్రవేశ పరీక్షలు నిర్వహించే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ.. ఎన్‌టీఏ డైరెక్టర్‌గా ఏపీ కేడర్‌కు చెందిన ఐఏఎస్ అధికారి ప్రసన్న వెంకటేష్ నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్ర సిబ్బంది వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. సెంట్రల్ స్టాఫింగ్ స్కీమ్ కింద ప్రసన్న వెంకటేష్‌ను ఎన్‌టీఏ డైరెక్టర్‌గా నియమిస్తున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొంది. ఆయన ఐదేళ్లపాటు ఈ పదవిలో కొనసాగనున్నారు. తమిళనాడు రాష్ట్రానికి చెందిన ప్రసన్న వెంకటేష్.. ఏపీ కేడర్‌లో 2012 బ్యాచ్ ఐఏఎస్‌గా ఎంపికయ్యారు. అనంతరం.. ఆయన విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్‌గా, తర్వాత ఏలూరు జిల్లా కలెక్టర్‌గా పనిచేశారు.

## యంగ్ పొలిటికల్ లీడర్స్ డైలాగ్.

భారతీయ జనతా పార్టీ యువ మోర్చా ఆధ్వర్యంలో....వికసిత్ భారత్ @2047 – యంగ్ పొలిటికల్ లీడర్స్ డైలాగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గోవా ముఖ్యమంత్రి డాక్టర్ ప్రమోద్ సావంత్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, ఇతర నేతలు పాల్గొన్నారు.. యువత రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించడం, దేశ భవిష్యత్తు నిర్మాణంలో యువ నాయకత్వం భాగస్వామ్యం, 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్య సాధన వంటి అంశాలపై ఈ కార్యక్రమంలో చర్చలు, సంభాషణలు జరుగుతాయి. ఈ సందర్భంగా... గోవా ముఖ్యమంత్రి డాక్టర్ ప్రమోద్ సావంత్ మాట్లాడుతూ... వికసిత్ భారత్ లో యువత భాగస్వాములు కావటంతో పాటు.....లబ్ధిదారులు కూడా నేటి యువతే అన్నారు

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ SIR

దేశ రాజధాని ఢిల్లీలో ప్రస్తుతం కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ SIR ప్రక్రియలో దరఖాస్తులు సమర్పించే గడువును ఈ నెల 24వ తేదీ వరకు పొడిగించినట్టు ఎన్నికల సంఘం అధికారులు తెలిపారు. ఓటర్ల జాబితా ముసాయిదాను ఈ నెల 31న జారీ చేయనున్నట్టు పేర్కొన్నారు. వీటిపై అభ్యంతరాలు, క్లెయిమ్‌లను సెప్టెంబర్ 30 వరకు స్వీకరించనున్నట్టు తెలిపారు. వీటిని అక్టోబరు 31వ తేదీ నాటికి పరిష్కరించనున్నట్టు వివరించారు. అనంతరం నవంబరు 4వ తేదీన తుది ఓటర్ల జాబితాను విడుదల చేయనున్నట్టు పేర్కొన్నారు.

## అంబేద్కర్ హౌస్ సందర్శించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

లండన్ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి లండన్‌లోని చారిత్రక 'అంబేద్కర్ హౌస్'ను సందర్శించారు.




లండన్ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి లండన్‌లోని చారిత్రక 'అంబేద్కర్ హౌస్'ను సందర్శించారు. 1921-22 కాలంలో బాబాసాహెబ్ నివసించిన ఈ ఇంటిని మ్యూజియంగా తీర్చిదిద్దారు. ఈ పర్యటన తనకు జీవితకాల స్ఫూర్తినిచ్చిందని, సామాజిక న్యాయం కోసం అంకితభావంతో పనిచేయాలన్న ఆకాంక్షను మరింత పెంచిందని సీఎం రేవంత్ రెడ్డి విజిటర్స్ డైరీలో రాశారు. లండన్ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయ విద్యావేత్తలతో సమావేశమైంది. తెలంగాణలో విద్య, శాస్త్రీయ పరిశోధనలు, నైపుణ్యాభివృద్ధి రంగాలలో పరస్పర భాగస్వామ్య అవకాశాలపై ఈ భేటీలో చర్చించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, సీఎం సలహాదారు కె. రామకృష్ణారావు, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్‌రంజన్ పాల్గొన్నారు. అంతర్జాతీయ స్థాయి విద్యాసంస్థల స్థాపన, భాగస్వామ్యాలకు హైదరాబాద్‌లో ఉన్న అనుకూలతలు, మౌలిక వసతులను కేంబ్రిడ్జ్ ప్రతినిధులకు వివరించారు. రాష్ట్రాన్ని గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దే సంకల్పంలో భాగస్వాములు కావాలని ఆహ్వానించారు. హైదరాబాద్ కేంద్రంగా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌లు నిర్వహించడం, సంయుక్త పరిశోధనలు చేపట్టడంపై కేంబ్రిడ్జ్ విద్యావేత్తలు ఆసక్తి కనబర్చారు. రాష్ట్రంలోని యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు ఇంక్యుబేషన్ నెట్‌వర్క్‌లు, ఫ్రూగల్ ఏఐ ఆధారిత స్టార్టప్ వ్యవస్థలకు సాంకేతిక సహకారం అందించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అనంతరం కేంబ్రిడ్జ్ వర్సిటీతో విద్యా భాగస్వామ్యాన్ని క్షేత్రస్థాయిలో వేగవంతం చేసేందుకు ఒక నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని ఈ సమావేశంలో నిర్ణయించారు.

## అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టు

ఆంధ్రప్రదేశ్ లో అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టు పనులు వేగంగా జరుగుతున్నాయని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా శెట్టిపేటలో జరుగుతున్న ప్రాజెక్టు పనులను అధికారులతో కలిసి మంత్రి సోమవారం పరిశీలించారు. అనంతరం కందుల దుర్గేష్ మాట్లాడుతూ, అఖండ గోదావరి ప్రాజెక్టులో భాగంగా రాజమహేంద్రవరంలోని హేవలాక్ బ్రిడ్జి అభివృద్ధి, పుష్కర ఘాట్ పునర్నిర్మాణం, కడియం నర్సరీల వద్ద ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాజమహేంద్రవరం, నిడదవోలు, కొవ్వూరు ప్రాంతాల్లో 2027 గోదావరి పుష్కరాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి తెలియజేశారు.

# బెంచీ మీద నుంచో



ఎలక్ట్రాన్

"జీవితమంటే అనుభవాల వాల్మీకం. అక్షరాలు తప్పుల్లేకుండా వ్రాయగలిగితే ప్రతి అనుభవంలోంచి ఓ కథ వ్రాసి పారేయొచ్చు!" ఇది ఓ కథారచయిత నాకు చేసిన ఉపదేశం. అయితే ఎంతటి ఆప్తులయినా, వారి జీవితాల్ని కెలికి వారి అనుభవాల్ని కథలుగా వ్రాస్తే అది సామర్థ్యానికి, సంస్కారానికి సూచిక కాలేదు. అందుకని కథల్ని స్వానుభవాలకే పరిమితం చేసి వ్రాస్తే ఇబ్బందులుండవని కాదు కాని-ఇంటికీ, వంటికీ చాలా మట్టుకు మంచిది.

మా పెద్దాపురం నాల్గవ నెంబరు మునిసిపల్ ప్రాథమిక పాఠశాలలో ఒకటో తరగతి నుంచి అయిదో తరగతి వరకు చదివాను. ఆ స్కూలు చేనేత వస్త్రకారుల పేటలో ఉండేది. నలభై మంది ఉండే తరగతుల్లో కనీసం పదిమందయినా అమ్మాయిలుండేవారు. ఆ ఆ లూ, అక్షర గుణింతాలు సరిగా వ్రాయకపోయినా, ఎక్కాలు సరిగా అప్పజెప్పకపోయినా, గుణకారాలు, భాగహారాలు తప్పుల్లేకుండా చేయికపోయినా. నాలుగు రకాలైన ఇంగ్లీషు అక్షరాలు సరిగా వ్రాయకపోయినా, క్లాసులో అల్లరి చేసినా, నుంచోమనో, లేదా గోడకుర్చీ వేయమనో శిక్షలు విధించేవారు. ఈ శిక్షలన్నీ మగపిల్లలకే కాని ఆడపిల్లలకి కాదు. అయితే ఆ వయసులో అవమానం అనేదానికి అర్థం తెలియదు. గోడకుర్చీ వేయమంటే అదేదో గొప్పగా అనిపించేది.

తర్వాత ఆరోతరగతి నుంచి ఎనిమిదోతరగతి వరకూ ఉండే మాధ్యమిక పాఠశాలలో చిన్నపాటి బెత్తం దెబ్బలు, చీవాట్లు తినడం తప్ప గోడకుర్చీలుండేవి కాదు. ఎందుకంటే నేను చదివిన మాధ్యమిక పాఠశాల తారుపూసిన టార్పాలిన్ పాకల్లో ఉండేది. గోడలున్న గదులు కావు!

అటుతర్వాత 1953 లో మా ఊరి ULCM హైస్కూలు నుంచి SSLC ప్యాసాయిన తర్వాత జూన్ 16 కల్లా రాజమండ్రి ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ MPC లో చేరాను. జైలు రోడ్డులో కొత్తగా కట్టిన కళాశాల భవనాలు, ఇంటర్ లో రెండే గ్రూపులు. మొదటిది ”2 Histories and Logic”. ఇదేం పేరో నాకు చాలా వింతగా అనిపించేది! రెండోది "MPC" మాత్రమే . BIPC, BZC, MPC ఈ మూడూ కేవలం కాకినాడ పి. ఆర్. కాలేజీలోనే ఉండేవి. ఇక పోతే BA తెలుగు, ఇంగ్లీషు, ఎకనామిక్స్, B.Sc మాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ విభాగాలుండేవి. తగిన స్థాయిలో ప్రయోగశాలలు. ఆర్ట్స్ బ్లాక్, సైన్స్ బ్లాక్ లు వేరుగా ఉండేవి. అయితే ఇంటర్ లెవెల్ లో తెలుగు, ఇంగ్లీషు కూడా పాఠ్యాంశాలుగా ఉండేవి. ఈ క్లాసులకి మేము సైన్స్ బ్లాక్ నుండి ఆర్ట్స్ బ్లాక్ కు తరలి వెళ్ళాలి.

కొత్త కాలేజీ భవనాలు తీర్చి దిద్ది నిర్మాణం కావించారు కాబట్టి విశాలమైన తరగతి గదులు. కిందనుంచి పైవరకూ మధ్యా, ఇరుపక్కలా నడవ దార్లతో. 12 వరసల వ్రాత బల్లలతో అనుసంధానించిన గ్యాలరీ బెంచీలు. దిగువున ఎదురుగా ఉపన్యాస మహానుభావుల వేదిక, బల్లా,కుర్చీ. వెనుక వేదిక పొడువుతా బ్లాక్ బోర్డు.

మా ఇంటర్ MPCలో A,B,C,D అనె నాలుగు సెక్షన్ లుండేవి. సెక్షన్ కి 40 మంది విద్యార్థులు. తెలుగు ,ఇంగ్లీషు పాఠాలు వినడానికి AB, CD సెక్షన్ లను కలిపి ఒక్కో లెక్చర్ హాల్లో 80 మందికి పాఠాలు, అలాగే మాథ్స్,ఫిజిక్స్, కెమిస్ట్రీ పాఠాలు జరిగేవి. ప్రాక్టికల్స్ మట్టుకు 40 విద్యార్థుల చొప్పున A,B,C,D సెక్షన్ లకు విడి

విడిగా జరిగేవి. విద్యార్థినులందర్నీ A సెక్షన్ లో ఉంచి మొత్తం సంఖ్య 40 ఉండేటట్లుగా విద్యార్థులను కలిపేవారు. V నా నామ ప్రథమాక్షరం కాబట్టి ఆంగ్లాక్షర క్రమంలో22 వది కాబట్టి అస్మదీయుడిది D సెక్షన్. ఆమ్మాయిలుండే A సెక్షన్ లో పడనందుకు. అలాగే అందరమ్మాయిల్ని మా D సెక్షన్ లో వేయనందుకు అందరిలాగే నేనూ కొంత విచారించినా, అంతా మన మేలుకే అన్న నానుడి నా విషయంలో జరిగింది.

మొదటి రోజున వారం పొడువుతా ఉండే టైమ్ టేబుల్, ఆయా క్లాసులు జరిగే తరగతి గదుల నెంబర్లూ నోట్ చేసుకొన్నాం. రెండోరోజున మొదటి తరగతి- తెలుగు. ఆర్ట్స్ బ్లాక్ లో రెండో నెంబరు గది. నేను రూమ్ లోకి వెళ్ళేసరికే ముందరి పది వరసలు ఇరువైపులా నిండి ఉన్నాయి. పదకొండవ వరుసలో మధ్య నడవకి ఎడమ వైపు బెంచీ మీద ఒకరే విద్యార్థి కూర్చుని కనబడ్డాడు. వెళ్ళి అతని పక్కన కూర్చున్నాను. అప్పటికి క్లాసు జరగడానికి ఇంకా అయిదు నిముషాలు టైమ్ ఉంది. అతనితో పరిచయం చేసుకొన్నాను. పేరు అబ్దుల్. రామచంద్ర పురం పంచాయితీ బోర్డ్ హై స్కూల్ నుంచి వచ్చి చేరాడు. ఇద్దరికీ సఖ్యం వెంటనే కుదిరి పోయింది. అంతలో గంట మ్రోగడం, మరో నిముషంలో పంచెకట్టు, ఖద్దరు జుబ్బా, భుజం మీద కండువాతో ఓ ఉపన్యాసకులు వచ్చారు. అందరం లేచి నిల్చున్నాం. ఆయన కుర్చీలో కూర్చుని మమ్మల్ని కూర్చోమన్నారు.

ముందు బెంచీ మీద కూర్చున్న ఓ విద్యార్థిని పిలిచి, బల్లమీద పడున్న హాజరీ పుస్తకాన్నిచ్చి హాజరీ తీసుకోమన్నాడు. అతను హాజరీ తీసుకొంటుంటే, ఒక్కొక్క విద్యార్థి లేచి హాజరు పలికి, ఏ ఊరి హైస్కూల్ నుంచి వచ్చిందీ చెప్పండి అని ఆదేశించారు. అప్పటికే తడారిన గొంతుతో ఆ విద్యార్థి నా పేరు పలకడంతో హాజరు పలికి, ULCM హై స్కూలు పెద్దాపురం అని చెప్పి కూర్చున్నాను.

"ఇంత వరకూ ఆ స్కూలు నుంచి వచ్చినది నువ్వొక్కడవేనని తెలుస్తోంది."

"సర్! మా హైస్కూల్లో స్కూలు ఫైనల్ విద్యార్థుల సంఖ్య 120. శతశాతం అందరం ప్యాసయామండి. కాకపోతే కాంపోజిటె మాథ్స్ తీసుకున్నది 40 మందిమి. ఈ కాలేజీ ఇంటర్ AB లో అరుగురున్నారండి. నేనొక్కణ్నే ఈ D లో పడ్డానండి. 15 గురు కాకినాడలో చేరారండి. మిగిలిన పద్దెనిమిది మంది అటూ ఇటూ వెళ్లిపోయారండి. "

'సరే కూర్చో,' మనగానే కూర్చున్నాను.

"ఛందస్సు గురించి పాఠం మొదలు పెట్టడం నా ఆనవాయితీ!" అంటూ బోర్డు మీద ఒక పద్య వాక్యం వ్రాసి, గణవిభజన చేసి ఇదే పద్యమో చెప్పడంటూ క్లాసు వైపు చూశాడు. అందరం ఆ పద్య వాక్యం వ్రాసుకొన్నాం. సరే నేను గణవిభజనచేసి కూర్చున్నాను. అబ్దుల్ అయోమయంలో పడ్డాడు. నేను నా నోటుపుస్తకం అతనికి చూపించాను.

"మాస్టారు లఘువుగా గుర్తు వేసిన ఒక అక్షరాన్ని మీరు గురువుగా మార్క్ చేశారు!" అన్నాడు అబ్దుల్ కేవలం చూపిస్తూ.

" ఆ లఘువుకు తర్వాత ఒక ద్విత్వాక్షరం ఉంది. అందుచేత ఆ లఘువు కూడా గురు స్థానాన్ని పొందుతుంది. అలా చేస్తే ఇది ఉత్పలమాల. మాస్టారు పొరపాటున, లేదా మనల్ని పరీక్షించడం కోసం అలా వ్రాసి ఉంటారు అన్నాను లోగొంతులో. ఉపన్యాసకులు నావైపు చూస్తూ "ఏమిటా గుసగుసలు. నా ధ్యాన పోగొడ్తున్నావ్, బెంచీ ఎక్కు పెద్దాపురం అబ్బాయి!" అని కోపంగా అన్నారు.

ఏంచేశానని ఆడక్కుండా, మారు మాట్లాడకుండా బెంచీ ఎక్కాను. ముందరి బెంచీల విద్యార్థులు మెడలు వెనక్కి తిప్పి నన్ను చూడడానికి ప్రయత్నించారు కానీ వారికి సాధ్య పడలేదు.

"మీరందరూ అతగాణ్ణి చూడ్డాకి యాతన పడ్తున్నారు. ఏయ్ రమణరావు ఇలా కిందకి వచ్చి అందరి ఎదుటా నిలబడు." అన్నారాయన .

నా నోటుపుస్తకం తీసుకొని కిందకి దిగి, నోటుపుస్తకం పేజీ

తెరిచి ఆయన ముందు బల్లమీద పెట్టి, క్లాసు వైపు తిరిగి చేయి ఊపాను, అందరూ విస్తుపోతూ నిశ్శబ్దంగా ఉండిపోయారు.

వెనక నుంచి ఉపన్యాసకులు నా భుజంమీద చేయి వేసి, “పోయి కూర్చో. పక్కవాడికి సందేహం తీర్చాలంటే క్లాస్ అయిన తర్వాత తీర్చుకానీ, ఉపన్యాసకుల ధ్యాస చెడగొట్టే తీరు మంచిది కాదు. మీ కందరికీ ఇచ్చే సలహా ఏమిటంటే మీ కేమైనా అర్థం కాని విషయాలుంటే, అనుమానాలుంటే వెంటనే లేచి అడగండి కానీ గుసగుసల రామాయణాలు వద్దు!” అన్నారు.

నేను పోయి అబ్దుల్ పక్కన కూర్చున్నాను. “బల్లమీద వ్రాసిన పద్యపాదాన్ని గణవిభజన చేస్తున్నప్పుడు నేను ఒక పొరపాటు చేశాను. అదేమిటో ఎవరైనా లేచి చెప్పండి,” అన్నారాయన. ఎవరూ లేచి చెప్పలేదు. “నేను బెంచీ ఎక్కమన్న పెద్దాపురం అబ్బాయి ఆ తప్పేమిటో నాకు చూపించాడు. నాకు ధ్యాస చెడి కోపం వచ్చి బెంచీ ఎక్కమనగానే వెంటనే బెంచీ ఎక్కి నిలబడ్డాడు. తప్పుచేసింది నేను. అతనికి శిక్షవేసింది నేనే. ఏయ్, రమణా ఏమీ అనుకోకు!”

“ఏమీ అనుకోలేదు సర్! ఒకటి నుంచి అయిదో తరగతి వరకు కనీసం పదిసార్లు గోడకుర్చీలు వేశాను సర్! తరగతిలో ఉన్న మిగిలిన 79 మందికీ ఒక్కసారిగా నేను తెలియడం నా అదృష్టంగా భావిస్తున్నాను. లేకపోతే అందరితో పరిచయం అవడం నాకీ రెండేళ్లలోనూ సాధ్యమయ్యేది కాదు సర్!”అన్నాను.

ఉపన్యాసకులవారితో సహా అందరూ గొల్లున నవ్వారు. “అవమానం భరించలేక ఆ విద్యార్థి ఏదైనా అఘాయిత్యం చేసుకొంటే ఏమయ్యేది?” అని ప్రిన్సిపాల్ గారు ఆయన్ని మందలించారని లోపాయికారిగా తెలిసింది.

ఇంతా చెప్పి అసలు సంగతి చెప్పుకోకపోతే ఎలా?ఇంటర్ బోర్డు పరీక్షల్లో తెలుగులో కూడా 65 శాతం మార్కులు సాధించడంతో ఆ ఉపన్యాసకులు చాలా మెచ్చుకొన్నారు. ఈ విషయమై ఈ నాటికీ నేను గర్వపడుతుంటాను. అవి నూటికి 99 మార్కులు వచ్చే రోజులూ కావు, ‘ఇంటర్ విద్యార్థిని బెంచీ ఎక్కించిన కాలేజీ ఉపన్యాసకులు!’ అని ఎలుగెత్తి ఘోషించే మీడియాలు ఉన్నరోజులూ కావు.

ఇది సొంత బాజా కాదు. స్వానుభవం. మిషనరీ హైస్కూల్లో పది, పదకొండు తరగతుల్లో మాకు తెలుగు పాఠాలు చెప్పిన భగవచ్ఛాస్త్రిగారు, ఆ నాడు కాలేజీలో నన్ను బెంచీ ఎక్కమన్న జమదగ్నిశర్మగారు ఈనాటికీ నా జ్ఞాపకాలలో మెదులుతోనే ఉంటారు.గురుదేవోభవ!

---

# సుభాషితాలు

యర్రమిల్లి రామారావు

**1.** ప్రతి బాధకీ ఒక సంతోషం ఉంటుంది. ప్రతి తప్పుకి ఒక సరిదిద్దుకునే అవకాశం ఉంటుంది. జీవితంలో జరిగే ప్రతి సంఘటనకి కాలమే సమాధానం చెబుతుంది. మనం లేదు అనుకుంటే ఏదీ ఉండదు. ఉంది అనుకుంటే లేనిది కూడా మనతోనే ఉంటుంది.

**2.** ఇతిహాసం చెబుతుంది గతించిన కాలం మంచిదని. విజ్ఞాన శాస్త్రం చెబుతుంది రాబోయే రోజులు మంచివని. ధర్మం చెబుతుంది మనసు, బుద్ధి మంచివైతే ప్రతి రోజూ మంచిదేనని.

**3.** వయసుతో పాటే తరిగిపోయే అందం కోసం మంచి మనసున్న స్నేహితులను వదులుకోకు. కాలంతో పాటు కరిగిపోయే ఆస్తుల కోసం రక్త సంబంధీకులను వదులుకోకు. అశాశ్వతమైన ఆడంబర జీవితం కోసం జన్మనిచ్చిన తల్లిదండ్రులను వదులుకోకు. అలా వదిలేస్తే అన్నీ వున్నా నువ్వు అనాథవే ..!

# కాశీమజిలీ కథలు



డా. మాదిరాజు బ్రహ్మానందరావు

*_కాశీమజిలీ కథల్లో రెండోదైన -విక్రమసింహుని కథ_*

మణిసిద్ధుడు గోపునకు వరప్రసాదుల కథ చెప్పిన తరువాత కాశీవైపు ప్రయాణం సాగించాడు. అట్లా వారిద్దరు కలిసి ప్రయాణం చేస్తూ చోళదేశం లోని ప్రజావతి అనే పట్టణాన్ని చేరుకొని ఒక అన్నదాన సత్రంలో బసచేసారు. ఆ సత్రం సింహద్వారానికి వ్రేలాడుతున్న ఒక అందమైన స్త్రీ చిత్రపటాన్ని గోపుడు చూసాడు. ఆశ్చర్యంతో మణిసిద్ధుని వద్దకు వచ్చి ఆ చిత్రపటంలోని స్త్రీ గురించి వివరించి చెప్పుమన్నాడు. మణిసిద్ధుడు మణిని ప్రార్థించి ఆ స్త్రీ గురించిన కథనంతా తెలుసుకొని గోపునకు విక్రమసింహుని కథను ఈ విధంగా చెప్పసాగాడు.


చోళ దేశంలోని ప్రజావతి అనే పట్టణాన్ని చిత్రసేనుడని రాజు న్యాయమార్గంలో పరిపాలిస్తున్నాడు. అతని మంత్రి శ్రుతకీర్తి. రాజునకు చాలాకాలం తర్వాత లేకలేక ఒకకుమారుడు కలిగాడు. అతనికి విక్రమసింహుడు అనే పేరు పెట్టాడు. మంత్రి శ్రుతకీర్తికి కూడా ఒక కుమారుడు కలిగాడు. ఇతనికి మంత్రి బహుశ్రుతనే పేరు పెట్టాడు. ఇతడు రాజకుమారుని కంటే మూడురోజులు చిన్న. వారిద్దరూ క్రమక్రమంగా పెరిగి పెద్దవారవుతూ విడదీయరాని మిత్రులుగా కలిసిపోయి పదహారేండ్లకే యుద్ధవిద్యల్లోనూ సంగీతసాహిత్యా ల్లోను ప్రజ్ఞావంతులయ్యారు.

ఒకనాడు రాజు- విక్రమసింహుని, బహుశ్రుతుని పిలిచి వారికి రాజనీతి బోధించి-విక్రమసింహునితో 'నీకు యువరాజపట్టాభిషేకం చేయదలచుకొన్నా'నని చెప్పాడు. అప్పటికి సరేయని మరునాడు మిత్రులిద్దరు ఒక ఉద్యానవనంలో కలుసుకొన్నారు. రాకుమారుడు మంత్రికుమారునితో "బహుశ్రుతా! నాకిప్పుడే పట్టాభిషేకం చేసుకోవాలని లేదు. పట్టాభిషేకానికి ముందు దేశ సంచారం చేసే కోరిక ఉంద"న్నాడు. బహుశ్రుతుని కోరిక కూడా అదే కాబట్టి అందుకు అంగీకరించాడు. ఇద్దరు కూడబలుక్కొని తమకవసరమైన ధనాన్ని తీసుకొని అర్ధరాత్రి గుఱ్ఱాలెక్కి అడవి మార్గాన వెళుతూ ఉదయానికల్లా ఒక గ్రామం చేరుకొని అక్కడ ఒక సత్రంలో బసచేసారు. గోపుడు చూసిన స్త్రీ చిత్రపటాన్నే రాజకుమారుడు కూడా చూసాడు. చూసిన వెంటనే ఆ స్త్రీ సౌందర్యానికి ఆశ్చర్యపడి తానా సుందరీమణిని ఏ విధంగానైనా పెండ్లాడాలనే బలమైన తన కోరికను బహుశ్రుతునకు చెప్పాడు. ఆమెను పెండ్లాడలేకపోతే తనకు మరణమే శరణ్యమన్నాడు. మంత్రి కుమారుడు తన మిత్రునితో ఆ చిత్రపటంలోని స్త్రీ ఎక్కడ కనిపించినా తప్పనిసరిగా ఆమెతో పెళ్లి జరిపిస్తానన్నాడు.

మిత్రులిద్దరూ కలిసి ఆ ఊరిలోని వారందరినీ చిత్రపటం లోని స్త్రీని గురించి విచారింపసాగారు. వారితో ఒక వృద్ధ బ్రాహ్మణుడు ఈ చిత్రపటాన్ని గూర్చి కొంతవారికి వివరిస్తూ 'మూడేళ్ల క్రితం మళయాళదేశం లోని అనంతపురం నుండి నిపుణకుడు అనే ఒక చిత్రకారుడు వచ్చి ఈ చిత్రపటాన్ని ఇక్కడి సత్రంలో కట్టిపోయాడని- అంతకుమించి తనకేమీ తెలియ'దనీ చెప్పాడు. వారిద్దరు నిపుణకుని వెతుక్కుంటూ మలయాళదేశానికి వెళ్లి అతని కలుసుకున్నారు. ఆ చిత్రపటాన్ని గురించి అడిగారు. నిపుణకుడు వారితో ఆ స్త్రీని గురించి ఇట్లా చెప్పాడు. "ఒకప్పుడు నేను కాశీకి వెళ్లినప్పుడు ఎక్కడినుండో పురుషద్వేషిణి అనే రాకుమార్తె అక్కడకు వచ్చింది. ఆమె తననే కాదు తానెక్కే పల్లకిని కూడా పురుషులు చూడకూడద-

నే నియమం పెట్టుకొని పల్లకికి అన్నివైపులా తెరలు కట్టించేది. ఆమెనెలాగైనా చూద్దామనే పట్టుదల నాలో కలిగింది కాని ఎన్ని విధాల ప్రయత్నించినా నాకది సాధ్యం కాలేదు. ఒకసారి ఆమె స్నానానికని మణికర్ణిక ఘట్టానికి వచ్చింది. స్నానం చేస్తున్నప్పుడు ఆమెను చూడవచ్చుననే ఆశ నాలో కలిగింది. నాకు తెలిసిన జలస్థంభన అనే విద్యచే నీటితో మునిగి ఉండి ఆమె రాకకై నిరీక్షింపసాగాను.స్నానఘట్టంలో జలజంతువుల బాధ ఎక్కువగా ఉండటం వలన ఆమె నిండామునిగి స్నానం చేయలేదు. చెలికత్తెలు తెరలడ్డంకట్టి చెంబులతో నీళ్లు పోయగా ఆమె స్నానం చేసింది. నీట మునిగియున్న నాకు ఆ సమయంలో ఆమె పాదపుబొటనవేలు మాత్రమే కనిపించింది. ఆమెను పూర్తిగా చూడలేకపోయాను. ఆమె కాలి బొటనవేలు మాత్రమే చూసిన నేను-నాకు తెలిసిన సాముద్రిక శాస్త్రంతో ఆమె కాలిబొటినవ్రేలి నాధారంగా ఆమె చిత్రపటాన్ని పూర్తి చేశాను. ఆ చిత్రపటం లోని స్త్రీని నేనూహించి వ్రాసిందే కాని ఆమెను నేను చూడనే లేదు. ఆ చిత్రపటాన్ని నేనొకనాడు బస చేసిన అన్నసత్రానికి కట్టి వచ్చాను. ఆ చిత్రపటాన్నే మీరు చూసి ఉంటారు. ఇంతకంటె నాకామె గురించి యేమీ తెలియదు"అని చెప్పాడు. మిత్రులిద్దరు కలిసి పురుషద్వేషిణికై అనేకదేశాలను తిరగసాగారు.

వు -
రు -




షద్వేషిణికై మిత్రులిద్దరు వెదుకుతూ ఒకనాడు ఒక అడవి లోకి వచ్చారు. చాలాదూరం, చాలాకాలంగా ప్రయాణించటం వలన రాజకుమారుడు అలసి పోయాడు. రాకుమారుడు తనకు దాహం వేస్తుందని చెప్పగా మంత్రికుమారుడు నీటికై వెదకుతూ పోసాగాడు. ఒక చోట ఒక సరోవరాన్ని చూశాడు. దాని గట్టుపైన ఒక శిలాఫలకం ఉంది. ఆ శిలాఫలకంలో "ఇది పురుష ద్వేషిణి అనే రాజకుమార్తె క్రీడా సరోవరం. దీని దగ్గరకు పురుషులెవరు రాకూడదు. అట్లా వస్తే వచ్చినవారు ఉరిదీయబడతారు " అని వ్రాసుంది. మంత్రి కుమారుడు ఆ సరోవరంలో దిగి త్రాగి ఆకుదొప్పలో నీటిని తీసుకొని చెట్టు వద్దకు వచ్చాడు. ఇక్కడ చెట్టు కింద ఉన్న రాకుమారుడు కనిపించలేదు.

మంత్రికుమరుడు బహుశ్రుతుడు నీటికై వెళ్లిన తరువాత ఒక సంఘటన జరిగింది. విక్రమసింహుడు సేదదీరుతున్న చెట్టుదగ్గరకు ఒక భయంకరమైన సింహం వచ్చింది. దీన్ని గమనించి రాకుమారుడు అప్పుడు తన చేతిలో ఏ ఆయుధం లేకపోవటం వలన చేసేదేమీ లేక ఆ చెట్టెక్కి ఒక కొమ్మపై కూర్చున్నాడు. అతడు తాను 'చెట్టుకొమ్మపై కూర్చున్నాను' అని అనుకున్నాడు-కానీ నిజానికి అతను కూర్చున్నది చెట్టుకొమ్మ కాదు. క్రౌంచమనే పక్షి రెక్కలపైన. ఏదో అలికిడి వినిపించ గానే ఆ క్రౌంచపక్షి రివ్వున ఎగిరి పోసాగింది. పక్షి రెక్కల మధ్య కూర్చున్న రాజకుమారుడు కూడా ఆ పక్షితో పాటే ఎగిరి పోసాడు. "ఈ పక్షి తన-

నెక్కడకు తీసుకొని పోతుందో తెలియదనుకొని –తాను రాజ్యాన్ని వదలి వచ్చినందుకు కొంత దిగులుపడి–తన విషయం తన మిత్రునకెట్లా తెలుస్తుందో అని విచారిస్తూ చివరకో ఉపాయంగా తన పరిస్థితిని తెలుపుతూ ఒక చీటీనివ్రాసి దానిని భూమి మీద పడవేసాడు.

క్రౌంచమనే ఆ పక్షి అనేక దేశాలను ద్వీపాలను తిరుగుతూ చివరకు క్రౌంచద్వీపానికి చేరి ఒక చెట్టుపై వ్రాలింది. క్రౌంచపక్షులు మేతకై సంవత్సరానికొకసారి జంబూద్వీపానికి వచ్చి వెళుతుంటాయి. విక్రమసింహుడు పక్షి ఱెక్కలనుండి తప్పించుకొని చెట్టుదిగి నెమ్మదిగా నడుచుకుంటూ ఒక పట్టణాన్ని చేరుకున్నాడు. అక్కడ అతనికి ఒక స్త్రీ ఎదురయింది. అతనిని చూడగానే మోహించి తనభాషలో 'నీవెవ్వ'రని అడిగింది. ఆ భాష ఆతనికి అర్థం కాక చేతిసంజ్ఞలతో మాట్లాడసాగాడు. ఆమె అతనికి తన ఇంటికి తీసుకొని వెళ్ళింది.

అది క్రౌంచ ద్వీపం. దీనికి రాజధాని ఏకశిలానగరం. దీనిని క్రౌంచవతి అనే రాణి పరిపాలిస్తున్నది. ఈ ద్వీపంలో ఉండే స్త్రీలందరు అందగత్తెలే కాని రాక్షసస్వభావలు. పురుషులు మాత్రం నల్లటి కోతిముఖాలతో పొట్టిగా వికారంగా ఉన్నారు. దీనికో కారణముంది. పూర్వం రామాయణకాలంలో రామరావణయుద్ధంలో మూర్ఛబోయిన లక్ష్మణుని బ్రతికించ టానికి హనుమంతుడు ద్రోణగిరిని తెచ్చి తిరిగి ఆ కొండను తీసుకొని పోతూ క్రౌంచద్వీపంలో ఒక నిమిషం పాటు ఆగాడు. అక్కడి స్త్రీలు పురుషులు హనుమంతుని చూచి నవ్వారు. అందుకు కోపించి హనుమంతుడు 'పురుషులు వానరముఖులై చూడటానికి పొట్టిగా అసహ్యంగా ఉంటారని- స్త్రీలు అందగత్తెలైనా రాక్షస కృత్యాలు చేస్తుంటా'రని శపించాడు. అప్పటినుండి ఆ ద్వీపంలోని స్త్రీపురుషులు ఈ లక్షణాలతోనే పుట్టసాగారు. ఇట్లాంటి క్రౌంచద్వీపంలో విక్రమసింహుని వంటి అందమైన పురుషుని చూసిన స్త్రీ మోహించటంలో ఆశ్చర్యమేముంది? అందమైన పురుషుని చూసిన ఆమె ఆతనిని తన యింటికి రహస్యంగా తీసుకొని పోసాగింది. ఇంతటి అందగాడు తన వద్ద ఉంటే రాణి క్రౌంచవతి ఆతనిని తనకు దక్కనియదనే భయంతో ఆమె నడుస్తున్నది. అయినా త్రోవలో ఎదురుపడిన స్త్రీలందరు ఆతనినే చూడసాగారు. వారందరు కూడా ఆతనిని తమకు కూడా పంచమని కోరసాగారు. విక్రమసింహుడిదంతా గమనిస్తున్నాడు. తాను మొదలు చూసిన స్త్రీ పుష్పవతి అనే పేరుగలది అని గ్రహించి ఆమె ఇంటికే వెళ్ళాడు.

విక్రమసింహుడు పది రోజుల్లో క్రౌంచద్వీపభాషను నేర్చుకున్నాడు. కానీ తనకు వారి భాష తెలియనట్లే నటింపసాగాడు. ఎందుకంటే ఆ ద్వీపస్త్రీలు క్రూరస్వభావలు అని గ్రహించి వారికి కోపం వస్తే తననెక్కడ హింసిస్తారో అనే భావం కలిగి మిన్నకున్నాడు. పురుషాధిక్యం కాక స్త్రీల ఆధిపత్యమే ఎక్కువగా ఉండటంజారత్వం దోషం కాక పోవటం అనే కారణాలతో అతడు ఏమీ మాట్లాడలేక పోయాడు. పుష్పవతి ఇంట ఒక అందమైన పురుషుడు ఉన్నాడనే వార్త క్రమక్రమంగా రాణి క్రౌంచవతి వద్దకు చేరింది. ఆమె అతను తన వద్దకు తెప్పించుకున్నది. ఆమె విక్రమసింహుని గౌరవించి "ఆర్యా! నేను క్రొత్తగా సింహాసనాన్ని అధిరోహించాను. ఈ ద్వీపమంతా వికృతరూప పురుషులతో నిండిపోయింది. మీరు నన్నునుగ్రహించి నాకు సుందరుడైన ఒక కుమారుని ప్రసాదింపు" మని ప్రార్థించింది. రాణి కోరికను విక్రమసింహుడు మన్నించాడు. కొంతకాలానికి ఆమె గర్భవతి అయింది. ఆ దేశాచారాల ప్రకారం గర్భవతియైన తరువాత స్త్రీలు పురుష సాంగత్యం చేయరు. అందుకని రాణి క్రౌంచవతి 'తనకు కుసుమగంధి అనే చెల్లెలుందని ఆమెకు కూడా సంతానం ప్రసాదింప'మని కోరింది. రాణి కోరికను విక్రమసింహుడంగీకరించాడు. ఆమె కూడా గర్భవతి అయ్యేసరికి ఆ ద్వీపస్త్రీలకందరికి ఆతనిద్వారా సంతానం పొందాలనే ఆశ కలిగింది. రాణి వద్దకు వెళ్లి వేడుకున్నారు. రాణి వంతుల ప్రకారం ఆ ద్వీప స్త్రీలను విక్రమసింహుడు కూడగలడని చెప్పి వారిని

పంపించి అందుకు ఆతనిని ఒప్పించింది. ఇందువలన విక్రమసింహుని ద్వారా ఆ ద్వీప స్త్రీలందరు సంతానవతులయ్యారు. స్త్రీల సాన్నిహిత్యం వలన వారికి ఉత్తమవిషయాలను బోధించి వారి క్రూరత్వాన్ని మాన్పించాడు. క్రౌంచద్వీపమంతా అందమైన వారితో నిండిపోయింది. స్త్రీలు తమ భర్తలను ఏ మాత్రం లక్ష్యపెట్టటం లేదు. అప్పుడు ఆద్వీప పురుషులందరు ఒకచోట సమావేశమయ్యారు. తమ భార్యలు తమను గౌరవించకపోవటం-సంతానమంతా మారిపోవటం -మొదలైన తమ సమస్యలన్నీ చర్చించి దీనికి కారణమైన విక్రమసింహుని చంపటమొక్కటే మార్గమని నిర్ణయించుకున్నారు.


ఒకరోజు రాణి అంతఃపురంలోనికి కొందరు పురుషులు రహస్యంగా ప్రవేశించి అక్కడ నిద్రిస్తున్న విక్రమసింహుని మంచానికి కట్టి సముద్రంలో పారవేద్దామనుకొని- ఆతనిని మంచానికి కట్టి తీసుకు పోసాగారు. ఆ సమయంలో అతనికి మెలుకువ వచ్చింది. ఆ పురుషులు మాట్లాడుకొనే మాటలను వింటూ వారు తనను చంపాలని తీసుకొని వెళుతున్నారని గ్రహించాడు. వారొక చెట్టు కింద నుండి వెళుతుండగా అతడు నెమ్మదిగా లేచి ఆ చెట్టు కొమ్మను పట్టుకొని చెట్టుపైకెక్కాడు. పురుషులందరు మంచాన్ని సముద్రంలో పారవైచి పీడ విరగడయిందనుకున్నారు.

మరునాడు స్త్రీలకు విక్రమసింహుడు కనిపించక పోయేసరికి పురుషులే ఆతనిని చంపి ఉంటారని భావించి ఆ స్త్రీలందరు కలిసి పురుషులందరిని సమూలంగా నిర్మూలించారు. దీంతో ఆద్వీపమంతా కురూప పురుషులతో గాక అందమైన స్త్రీ-పురుషులతో నిండిపోయింది.

విక్రమసింహుడు ఎక్కిన చెట్టుపైనే-పూర్వం తనను జంబూద్వీపం నుండి క్రౌంచద్వీపానికి తెచ్చిన క్రౌంచపక్షి ఉంది. అతడు నెమ్మదిగా ఆ పక్షి రెక్కలపైన కూర్చున్నాడు. ఆ పక్షి ఎగురుతూ అతనిని జంబూద్వీపానికి వచ్చి తిరిగి అదే చెట్టు పైన దించింది. క్రౌంచ పురుషులు చేసిన దురాగతం అతనికి ఈ విధంగా మేలే చేకూర్చింది. విక్రమసింహుడు మెల్లగా చెట్టుదిగి తన మిత్రుడు బహుశ్రుతునికై వెదుకసాగాడు. ఇంతలో అతడే ఎదురు రాసాగాడు. ఇద్దరు ఒకరిని జూచి మరియొకరు ఆశ్చర్యపోయారు. విక్రమసింహుడు జరిగిన కథంతా మిత్రునకు చెప్పాడు. అప్పుడు బహుశ్రుతుడు తన అనుభవాలను విక్రమసింహునకిట్లా చెప్పాడు. "మిత్రమా! నీ దాహం తీర్చటానికి నేను నీటికై వెదుకుతూ పోతుంటే కొంతదూరంలో నాకో సరోవరం కనిపించింది. దాని ఒడ్డున ఒక శిలాఫలకముంది. దానిపై "ఇది పురుషద్వేషిణి అనే రాకుమార్తె స్నానం చేసే సరోవరం. దీని దగ్గరకు పురుషులెవరూ రాకూడదు. దీనినతిక్రమించి వచ్చిన వారికి మరణదండన విధింపబడుతుంది" అని వ్రాయబడియుంది. నేనందులో నీరు త్రాగి నీకోసం ఒక దొప్పలో నీరు తీసుకొని వస్తుండగా నీవు రాసిన చీటీ దొరికింది. అందులో వ్రాసిన దాన్ని బట్టి నిన్నొక క్రౌంచపక్షి తీసుకొని వెళ్లిందనే విషయాన్ని గ్రహించాను. తరువాత నేను ఆ పక్షి గురించి అక్కడవారినందరను అడిగి కొన్ని విషయాలను తెలుసుకున్నాను. ఆ క్రౌంచపక్షి సంవత్సరానికొకసారి క్రౌంచద్వీపం నుండి మేతకై జంబూద్వీపానికి వచ్చి తిరిగి క్రౌంచద్వీపానికి వెళుతుంది. అది ఇక్కడనుండి వెళ్లి సంవత్సరం అయింది. ఈ రోజు ఆ పక్షి తిరిగి వచ్చేరోజని- దానితో పాటు నీవు కూడా తిరిగి వస్తావనే ఆశతో ఇక్కడకు వచ్చాను. నీవు తిరిగి వచ్చినందుకు సంతోషిస్తున్నాను" అని చెప్పాడు. మిత్రుని మాటల్లో పురుష ద్వేషణి ప్రసక్తి రావటం గమనించిన విక్రమసింహుడు ఆమెను గురించి అడిగాడు. బహుశ్రుతుడు మిత్రునితో ఇప్పటికే మనం రాజ్యం విడిచి చాలా కాలమయింది. ఇంకా కష్టాలు పడకుండా మన రాజ్యానికి చేరుకుందామన్నాడు. దీనికి విక్రమసింహుడొప్పుకోక నాకు ఆ పురుషద్వేషిణి సరోవరాన్ని చూపింపమని కోరాడు. బహుశ్రుతుడు మిత్రుని ఆ సరోవరం దగ్గరకు తీసుకొని వెళ్లాడు.

(ఇంకా వుంది)

# మహాభారతంలో ధృతరాష్ట్రుడు



పాలకుర్తి రామమూర్తి

మహాభారతంలో ధృతరాష్ట్రునిది ఒక అరుదైన, విచిత్రమైన జీవ లక్షణంగా చెప్పుకోవచ్చు. తాత్వికంగా చూస్తే ధృత అంటే ధరించిన రాష్ట్రం అంటే శరీరం. తనది కాని దానిని తాను ధరించిన వాడు ధృతరాష్ట్రుడు. భౌతికంగా చూస్తే రాజ్యం తనదిగాదు.. దానిని ధరించాడు. దానిపై ఆధిపత్యాన్ని పూర్తిగా పొందాలని చివరిదాకా ప్రయత్నించాడు. అయితే తన చేతికి మట్టి అంటకూడదనే ఆలోచన అతనిది. నిజానికి నేను అనేది దేహం కాదు. తనది కానిది, తాను కానిది తానుగా ధరించి ఆ భ్రమలో బ్రతికే వాడు ధృతరాష్ట్రుడు. దానిని గుర్తిస్తే ధృతరాష్ట్ర భావన నుండి బయటపడగలం. భగవద్గీత ఆరంభంలో "మామకాః పాండవశ్చైవ" అనడం.. ఆతని భేద దృష్టికి నిదర్శనంగా నిలుస్తుంది. నిజానికి కౌరవ పాండవుల యుద్ధం కురుక్షేత్రంలో ఆరంభం కాలేదు. "మామకాః", "పాండవాః" అనే భేదదృష్టిలోనే ప్రారంభమైంది, అనుకోవచ్చు.

భారతాన్ని నిశితంగా పరిశీలిస్తే ధృతరాష్ట్రుడు తన జీవితంలో ఎవరినీ పూర్తిగా నమ్మినట్లుగా కనిపించదు.. అలాగే ఏ ప్రభావానికీ లోనైన విధానమూ అతనిలో కనిపించదు. అవతలి వారి వ్యక్తిత్వం కాని, విషయం గాని మంచిదా కాదా అని అతను ఆలోచించడు. తనకు తోచిన విధంగా ప్రవర్తించే విచిత్రమైన లక్షణం అతనిలో కనిపిస్తుంది. అలాగే మంచిమాట చెప్పినవారిని అనుసరించినట్లు కూడా కనిపించడు.

ఇతడు అంబికకు వ్యాసుని ద్వారా నియోగ పద్ధతిలో జన్మించాడు. పుట్టుకతో గ్రుడ్డివాడవడం చేత రాజ్య అధికారానికి అనర్హునిగా ప్రకటింపబడిన కారణంగా, తదుపరి అంబాలికకు జన్మించిన పాండురాజును భీష్ముడు చక్రవర్తిగా ప్రకటించాడు. అయితే ధృతరాష్ట్రుని రాజ్యకాంక్షారూపమైన దురాశా బీజాలను, అసంతృప్త జీవలక్షణాన్ని బాగా తెలిసిన పాండురాజు అన్నగారయిన ధృతరాష్ట్రునిపై పితృభావనతో, వినయ విధేయతలతో అన్ని రాజకార్యాలు ఆయన సలహాలతో ఆచరించేవాడు. పాండురాజు దిగ్విజయాలు చేసి రాజ్యాన్ని విస్తరింపచేసి అన్నను ఆ పీఠంపై కూర్చుండ పెట్టి, అశ్వమేధాది క్రతువులనూ చేయించాడు... అయినా పాండురాజుపై ధృతరాష్ట్రునికి ప్రత్యేకమైన ప్రేమాభిమానాలూ కనిపించవు.

కాలక్రమేణా పాండురాజు భార్యలతో గూడి ఉత్తర కురుభూములకు వెళ్ళాడు. దానితో రాజ్యాభిషిక్తుడైన పాండురాజు వెళ్లడం వల్ల తనకు అప్పటివరకూ పాండురాజు దయాధర్మాలపై దక్కిన పీఠం ఇప్పుడు పూర్తిగా సంక్రమించినట్లే నని భావించాడు, ధృతరాష్ట్రుడు. దానికి తోడు గాంధారి గర్భం దాల్చింది. తనకు ముందుగా పుత్రసంతాన మయితే రాజ్యం తన సంతతికే సంక్రమిస్తుందనే భావన అతనిలో అపరిమితమైన మమకారాన్ని నింపింది. అధికార పీఠంపై లాలసత కాక సంతానంపై ఏర్పడిన మమకారం ఎన్నో ఆశలను అతనిలో నింపింది. అది మానవ జీవితానికి సహజ స్వభావమే కావచ్చు. అయితే దానిని ఏ కొంచెం కూడా ప్రకటితం చేయకుండా తనలోనే దాచుకోగలిగాడు, ధృతరాష్ట్రుడు.

మరొక సోదరుడు, నీతి శాస్త్ర కోవిదుడైన విదురుని మాటలనూ అతను పట్టించుకోలేదు. భీష్మద్రోణుల పెద్దరికమూ అతనిని మార్చలేకపోయింది. జన్మకు కారణమైన వ్యాసుని పలుకులనూ అతను ఆదరించలేదు. చివరగా రాయబార సమయంలో

కృష్ణుడు దివ్యదృష్టిని ఇచ్చిన సమయంలో విశ్వరూపాన్ని దర్శించి కూడా తన గమ్యాన్ని, గమనాన్ని మార్చుకోలేదు. (ధృతరాష్ట్రుడు విశ్వరూపాన్ని సందర్శించలేదు.. అతని వ్యక్తిత్వానికి ఆ అర్హత కనిపించదు)

ధృతరాష్ట్రుడు సహజంగా కుటిల స్వభావిగా భారతంలో కనిపిస్తాడు. స్వార్థం, లోభం ఆయన వ్యక్తిత్వానికి ఆభరణాలుగా మారినట్లుగా భావిమ్చువచ్చు. తామస గుణ ప్రసవిత అహంకారియైన దుర్యోధనుడు ఆయన కుమారుడు. అసాధారణమైన ప్రజ్ఞ, అపారమైన మేధా సంపత్తి ఆయన స్వంతం. తనకు కన్నులు లేవనే నెపంతో ప్రపంచ సానుభూతిని పొందేందుకు నిరంతరం పరిశ్రమించిన వ్యక్తి. ధృతరాష్ట్రునికి ధర్మం తెలుసు. కాని అధర్మాన్ని నిలువరింపలేని స్వార్థపరత, పుత్రవ్యామోహం పాదుకుపోయాయి. తనకు విదురుని మాటలు నిజమని తెలుసు. అలాగని దుర్యోధనుని విడిచిపెట్టలేడు. మంచీ చెడులు తెలిసీ మంచిని ఆచరించలేని నిస్సహాయ స్థితిలో మ్రగ్గే వ్యక్తిత్వం ధృతరాష్ట్రునిది. కొంత దుర్మార్గమూ మరికొంత ధార్మికతా అతని వ్యక్తిత్వంలో దాగుడుమూతలు ఆడుకుంటాయి. అయినా చివరకు పుత్రవాత్సల్యానికే మొగ్గు చూపి మహాయుద్ధానికి కారణమయ్యాడు.

పాండురాజు మరణించాక పాండవులను కుంతితో సహా మునులు హస్తినకు తీసుకువచ్చి ధృతరాష్ట్రునికి అప్పగించారు. కురు కుమారులందరిలోనూ పెద్దవాడు ధర్మరాజు అంతేకాదు, పాండురాజు వారసులుగా రాజ్యం పాండవులకు చెందుతుందని తెలియనివాడు కాదు ధృతరాష్ట్రుడు. అయినా తను కుమారులకు రాజ్యాన్ని కట్టబెట్టాలనే ప్రగాఢమైన కోరిక అతనిని పాండవులను వారసులుగా గుర్తించనీయలేదు. తన ఇష్టప్రకారం వర్తించేందుకు భీష్ముడు, విదురుడు అడ్డుగా ఉన్నారు. వారిని కాదని దుర్యోధనునకు రాజ్యాన్ని ఇవ్వలేడు. తప్పనిసరి పరిస్థితులలో ధర్మరాజును యువరాజుగా ప్రకటించాడు.

ధృతరాష్ట్రుడు పుత్రమమకారంతో దుర్యోధనుని దుశ్చేష్టలను భరించ లేడు, దండించే సాహసం చేయలేడు. అలాగని దూరంగా పెట్టనూలేడు. దానికి తోడు తనలోనూ రాజ్యంపై ఆశ ఉన్నది.. అలాగే తన తదుపరి తన సంతానానికే ఆ రాజ్యాన్ని అప్పగించాలని ఎన్నో కలలు కన్నాడు. అందివచ్చిన రాజ్యం పాండవుల ఆగమనంతో దూరంగావడం ధృతరాష్ట్రుని హృదయం శకలాలుగా చేసింది.

సహజంగా ధార్మికుడైన ధర్మరాజుకు యువరాజుగా పదవి దక్కింది. తన పాలనా నైపుణ్యాలను ప్రదర్శించాడు. ఫలితంగా పాండవుల పట్ల సాధారణ ప్రజలకూ ఆరాధనాభావన పెరిగింది. దానితో ధృతరాష్ట్రునిలో ఆరాటం పెరిగింది. పాండవులను అడ్డు తప్పిస్తే తప్ప రాజ్యాన్ని దుర్యోధనునికి కట్టబెట్టలేడు. రాజ్యం తన సంతానానికి రావాలి అంటే యువరాజుగా పట్టాభిషిక్తుడైన ధర్మరాజును తొలగించాలి. అది ఎలా సాధ్యం? ధర్మరాజు తప్పులు చేయడు. బలవంతంగా తొలగిస్తే భీష్మ విదురులు ఒప్పుకోరు. ఒకవేళ వారిని ఒప్పించినా ప్రజాబలాన్ని సాధించిన పాండవులు ప్రజలను రెచ్చగొడితే... రాజ్యం అరాజకమౌతుంది. ప్రజాబలాన్ని, భీష్మాదుల నైతిక బలాన్నీ సంపాదించిన ధర్మరాజును పదవీభ్రష్టుడిని చేయడం సాధ్యపడదు.

ఆ సమస్యను అధిగమించాలని చేసే ప్రయత్నంలో... అతని మేధా సంపత్తికి కణికుని నీతి ఉపకరించింది. ఫలితంగా కుంతీతో సహా పాండవులను తన లౌక్యాన్ని ఉపయోగించి ధృతరాష్ట్రుడు వారణావతానికి పంపే దుర్నీతికి పాల్పడ్డాడు. అక్కడ లక్కయింటిలో పాండవులను కాల్చాలని తాము పన్నిన వ్యూహం విదురుని ద్వారా భగ్నమై, పాండవులు పాంచాల దేశంలో ద్రుపదుని కూతురైన ద్రౌపదిని వివాహమాడి బలవంతుడైన ద్రుపదుని ఆశ్రయంలో ఆనందంగా ఉన్నారు.

ఈ నేపథ్యంలో పాండవులను నిరాదరించలేని పరిస్థితులలో వారిని పిలిపించి భీష్ముడు ప్రతిపాదించిన విధంగా అర్ధరాజ్యాన్ని ఇచ్చి ఖాండవప్రస్థానికి పంపించాడు. అలా పాండవుల-

ను ఖాండవప్రస్థానికి పంపించినా, వారక్కడ అనతి కాలంలోనే దిగ్విజయం చేసి రాజ్యాన్ని విస్తరించుకున్నారు, అజేయులుగా నిరూపించుకున్నారు. రాజసూయ యాగాన్ని నిర్వహించి ప్రపంచ విఖ్యాతిని ఆర్జించి, ఎదురులేని శక్తిగా ఎదిగారు

దానితో వారిపై అసూయా ద్వేషాలు అతనికి తగ్గలేదు.. దుర్యోధనునికీ తగ్గలేదు. ఫలితంగా జరిగిన మాయాజూదం, ద్రౌపదీ పరాభవం, పాండవుల ప్రతిజ్ఞలు తనను కలవరపెట్టాయి. శకుని మాయాజూద ప్రావీణ్యం చేనెత్తురు కాకుండా కౌరవులకు పాండవుల రాజ్యాన్ని కట్టబెట్టినా కర్ణప్రేరితుడైన దుర్యోధనుని ఆజ్ఞచే అవివేకియైన దుశ్శాసనుడు ద్రౌపది వస్త్రాపహరణకు ఉద్యమించాడు. దానితో జరగబోయే ప్రమాదాన్ని గుర్తించిన ధృతరాష్ట్రుడు తప్పనిసరి పరిస్థితులలో ద్రౌపదికి వరం నెపంగా వారి రాజ్యాన్ని వారికి అప్పగించాడు. అయితే.. పాండవులు ఆ కోపాన్ని దృష్టిలో పెట్టుకొని అదను చూచి కౌరవులను చంపే అవకాశమూ ఉన్నదని భావించాడు, భయపడ్డాడు. దానికి తోడు నిత్యం దుర్యోధనుని పోరు.. దానితో రెండవ మారు జూదానికి అనుమతించాడు.

ఫలితంగా రెండవమారు పాండవులను జూదానికి ఆహ్వానించడం.. దానికి 12 సంవత్సరాలు అరణ్యవాసం.. ఒక సంవత్సరం అజ్ఞాతవాసం అదీ జనపదంలో, అనే నియమాన్ని పెట్టడంలో కూడా ధృతరాష్ట్రుని ప్రజ్ఞాపాటవాలు అంతర్లీనంగా ఉన్నట్లుగా భావించవచ్చు. 12 సంవత్సరాలు అరణ్యంలో ఉండే పాండవులు అక్కడ ఏ కారణం చేతనైనా మరణించవచ్చు.. ఒకవేళ అలాకాక సమర్థవంతంగా అరణ్యవాసాన్ని ముగించినా వారు జనపదంలో అజ్ఞాతంగా ఉండడం అసంభవం. ఆ సమయంలో వారిని గుర్తించ గలిగితే తిరిగి 12 సంవత్సరాలు అరణ్యంలో గడపడం, ఒక సంవత్సరం అజ్ఞాతంగా ఉండడం చేయాలి. అంతకాలం రాజ్యం తమ ఆధీనంలో ఉంటుంది. కాబట్టి ప్రజలకు సుపరిపాలన నందించి తమవైపు త్రిప్పుకోవచ్చు. ఇదీ ధృతరాష్ట్రుని ఆలోచనగా భావించవచ్చు. అరణ్యావాసం తదుపరి అజ్ఞాతవాసాన్ని పెట్టడమూ ఒక వ్యూహమే. ఒకవేళ ముందుగానే అజ్ఞాతవాస నియమం పెడితే.. ఆ సమయంలో వారు బహిర్గతమైతే 13 సంవత్సరాలు 14 సంవత్సరాలుగా మారుతాయి. ప్రయోజనం ఉండదని కౌరవులు భావించినట్లుగా ఊహించవచ్చు.

పాండవుల అరణ్యావాస సమయంలోనూ పాండవులను అవమానించడం లేదా అవకాశం మేరకు సంహరించడం లక్ష్యంగా కౌరవులు తలపెట్టిన ఘోషయాత్రకు అనుమతినిచ్చాడు. అలాగే పాండవులను అజ్ఞాతవాసంలో గుర్తించేందుకు ఉత్తర గోగ్రహణానికీ అనుమతించాడు.

అయితే బలవద్విరోధము, అన్యాయార్జిత రాజ్యభోగాలు ధృతరాష్ట్రునిలో శాంతి లేకుండా చేసాయి. అరణ్యావాసంలో భీముడు కిమ్మీరుడనే రాక్షసుని సంహరించాడనీ, అర్జునుడు దివ్యాస్త్రాలను సాధించాడనీ విని వ్యాకులపాటు చెందాడు. కుమారుని దురాగతాలను ఉపేక్షించడం వల్ల దుర్యోధనుని అదుపు చేసే సమర్థత నెమ్మదిగా కోల్పోయాడు. దుర్యోధనుడు కర్ణాదులతో కూడి ధృతరాష్ట్రుని ప్రక్కన పెట్టి నిర్ణయాలు తీసుకునేందుకు ముందుకు రావడం, నిర్ణయాత్మక విధానంలో అతని ప్రాధాన్యత తగ్గిపోయింది. అయితే భీష్మద్రోణులను ముందు పెట్టి దుర్యోధనుని నిగ్రహించవచ్చు కాని పుత్రప్రేమ అడ్డువస్తుంది. దానికి తోడు కర్ణుడు చేసిన దిగ్విజయ యాత్ర, దుర్యోధనుడు చేసిన వైష్ణవయాగమూ ధృతరాష్ట్రునిలో విజయంపై ఆశలు పెంచాయి.

సంజయ రాయబారంలో ధృతరాష్ట్రుని స్వార్థబుద్ధి ఎలాంటిదో నగ్నంగా ప్రకటితమౌతుంది. రాజ్యభాగాన్ని పాండవులకు ఇవ్వరు కాని వారు యుద్ధం చేయకూడదు.. ఇది ధృతరాష్ట్రుని సందేశంగా సంజయుడు రాయబారానికి వెళ్లాడు. అయితే ధర్మరాజు మెత్తని పులి. తన కొడుకు సౌభాగ్యాన్ని మాత్రమే పరమ లక్ష్యంగా ప్రవర్తించే ధృతరాష్ట్రుని స్వార్థపరతను ఎం-

డగట్టి, సముచిత సందేశాన్ని పంపాడు, ధర్మరాజు. స్వధర్మానికి స్వార్థం గమ్యమయితే.. వ్యక్తి ధృతరాష్ట్రుడవుతాడు. అదే పరమార్థం గమ్యమైతే ధర్మజుడౌతాడని పెద్దలు చెపుతారు.

కృష్ణుడు రాయబారానికి వస్తున్నాడన్న వార్త తెలిసి అతనిని లంచమిచ్చి లొంగతీసుకోవాలని యత్నించాడు. ఆ ప్రయత్నం ఫలించదనీ, కృష్ణుడు పాండవులను విడిచి రాడనే ఇంగితజ్ఞానం అతనిలో లోపించింది. నిజమే మమకారం వివేకాన్ని కప్పివేయడం సహజమే కదా.. తన స్వార్థాన్ని చివరకు కొడుకుల చర్యలుగా లోకాన్ని నమ్మించే విధంగా నటించ గలిగిన మహానటునిగా రాయబార ఘట్టాలలో కనిపిస్తాడు. "వారల పెంపుసేయనే చతురుడ కాను, ప్రాభవము చాలదు, నా దెస తప్పులేదు", అంటూ నింద కొడుకులపై వేస్తాడు. తన సంతానం కోసం తమ్ముని కుమారులను, తన కోసం తన కుమారులనూ లోకం దృష్టిలో వలుచన చేసిన వ్యక్తిత్వం ధృతరాష్ట్రునిదిగా కనిపిస్తుంది. నిజానికి కౌరవులకు సమకూరినది 11 అక్షౌహిణుల సైన్యం. దానికి తోడు భీష్మద్రోణ బాహ్లికాది మహాయోధులు తమవైపు ఉన్నారు. పాండవులది 7 అక్షౌహిణుల సైన్యమే.. ఎట్టి పరిస్థితిలోనూ విజయం తమకు అందుతుందనేది ధృతరాష్ట్రుని అంచనా. అందుకే రాయబారానికి సమ్మతించలేదు.. కాకపోతే నింద దుర్యోధనుడు మోసాడు.

తన కొడుకు దుర్మార్గుడే కావచ్చు కాని అందరూ యుద్ధంలో మరణించడం ఏ తండ్రీ జీర్ణించుకోలేడు. దానికి తోడు ఆ మరణానికి కారణమైన వ్యక్తి తన ముందుకు వస్తే ఆ శోకాన్ని, ప్రతీకారేచ్ఛను దాచుకోవడం చాలా కష్టమైన ప్రక్రియ. యుద్ధానంతరం పాండవులు ధృతరాష్ట్రుని దర్శించేందుకు వెళ్ళిన సమయంలోనూ భీముని సంహరించేందుకు ఉద్యమించిన ధృతరాష్ట్రుని ద్వేషరోషాదులను తెలుసుకున్న కృష్ణుని మంత్రాంగం వల్ల భీముని బదులుగా ఇనుప విగ్రహాన్ని పెట్టడం, దానిని ధృతరాష్ట్రుడు ముక్కలుగా విరిచివేయడం కనిపిస్తుంది. అలాంటి ధృతరాష్ట్రుడు ధర్మరాజు ఇచ్చిన ధనంతోనే తన కుమారులకు అంత్యక్రియలు నిర్వహించడమే కాక తన చివరి సమయాన్ని ఆ పాండవుల వద్దనే గడపవలసి వస్తుంది. విధికి అసాధ్యము లేదు అనే నానుడికి ఇది ఉదాహరణగా నిలుస్తుంది. ఒకనాడు స్వార్థ చింతనచే మనం దూరం చేసుకున్న బంధువులే మరునాడు మనకు ఆశ్రయం కావచ్చు.

నిజానికి ధృతరాష్ట్రుడు జ్ఞానహీనుడు కాదు.. జ్ఞానానికి అనుగుణంగా జీవించ గలిగిన ధైర్యం, నిబద్ధత, నిజాయతీ లేని వాడు. అతని సమస్య వివేచనాయుత బుద్ధి లేకపోవడం కాదు.. స్వార్థాన్ని, మమకారాన్ని అధిగమించాలనే సంకల్పం లేకపోవడమే. ప్రత్యక్షంగా అధర్మం చేయడం ఒక పాపమైతే, అధర్మాన్ని ఆపగలిగిన స్థితిలో ఉండి దానిని ఆపకపోవడం కూడా మరొక విధమైన పాపం. పాపం బాధ్యత నుండి విముక్తి కలిగించదు. ధృతరాష్ట్రుని ప్రవర్తనలో దుర్యోధనాదులు చేసే అధర్మాన్ని చూచీ మౌనంగా నిష్క్రియతను ప్రదర్శించడం మహావిపత్తుకు దారితీసింది.. మానవ వినాశనానికి బీజం వేసింది.

చివరగా అడవిలో వానప్రస్థాశ్రమం గడుపుతూ దావాగ్నికి చిక్కి మరణించడం దురదృష్టకరమైన, బాధాకరమైన సన్నివేశంగా కనిపిస్తుంది. ధృతరాష్ట్రుని వ్యక్తిత్వం ద్వారా స్వార్థం, మమకారం, అహంకారం, అధికారకాంక్షలు మనిషిని ఎలా వివేకహీనుణ్ణి చేస్తాయో, భారతం మనకు అవగాహన కల్పిస్తుంది.

భారతంలో ధృతరాష్ట్రుని ఒక వ్యక్తిగా లేదా పాత్రగా కాకుండా ఒక వ్యక్తిత్వానికి ప్రతీకగా తీసుకుంటే... “నేను” కాని దానిని “నేను” గా భావించడం, “నాది” కాని దానిని “నాది” అనుకోవడం, స్వార్థాన్ని ధర్మం కంటే గొప్పదిగా భావించడం అవలక్షణాలుగా గుర్తించాలి. సమాజంలో వ్యక్తుల ప్రవర్తనలలో కనిపించే ఈ భావనలన్నీ ధృతరాష్ట్ర భావనలే. ఈ భావనల నుండి విముక్తి పొందడమే నిజమైన అంతర్దృష్టి.. దానితోనే విముక్తి.

పాలకుర్తి రామమూర్తి

# నామ నిఘంటువు - ఆవశ్యకత



## డా !! పోచనపెద్ది వేంకట మురళీ కృష్ణ

తెలుగు సాహిత్యం అనువాద విధానంతో ప్రారంభ మయింది. మొదట కావ్యాలు-గాను , పిదప కావ్యాలుగాను, తరువాత ప్రబంధాలుగా,ద్విపద కావ్యాలుగా, యక్ష గానాలుగా, అనువదింప బడ్డాయి.
పురాణాలు ,ఉపపురాణాలు వచన రచనలో అనువదింపబడ్డాయి.నిఘంటు
నిర్మాణం ప్రారంభమయింది. కవుల పదప్రయోగాను అనుసరించి, పదనిఘంటువులు తయారయ్యాయి .ప్రాచీన పురాణాలను అనుసరించి నామ నిఘంటువులు తయారు కాలేదు. ఆ లోటును పూడ్చడానికి ప్రథమ
ప్రయత్నంగా " స్కాంద పురాణం నామ నిఘంటువు " తయారు చేయడా నికి ప్రయత్నం చేస్తున్నాను .

# పుట్టినరోజు శుభాకాంక్షలు



మన పత్రికలో గత 16సంవత్సరాలుగా నిరాఘాటంగా పాఠకులకు తమ రచనలు అందిస్తున్న శ్రీ కొత్త రామానందం గారు తమ 90 వ పుట్టిన రోజును సెప్టెంబరు 5 వ తేదీన జరుపుకుంటున్నారని తెలుప-టానికి ఎంతో ఆనందిస్తున్నాము. వారు ఇలాంటి పుట్టిన రోజులు ఇంకెన్నో ఆనందంగా జరుపుకోవాల-ని, చైతన్యం సంకల్పబలం పత్రిక యాజమాన్యం ఆశిస్తూ, వారికి శుభాకాంక్షలు అందజేస్తోంది.

# ఉత్తరీయం వేసుకుని ఉంటే పరమ మంగళప్రదుడు



## సూరి సుబ్రహ్మణ్యా శర్మ

సాధారణంగా నిత్య పూజ చేయడం అనేది పురుషుడు చేస్తాడు. ఎవరు చేయాలి అంటే యజమాని నిత్యపూజా చేయాలి. సంకల్పంలోనే ఉంది 'ధర్మపత్నీ సమేతస్య' అని ఉంది. కానీ 'పతీసమేతస్య' అని లేదు. అంటే దాని అర్థం ఇంట్లో పూజ ఇంటి యజమాని చేయాలి. ఇల్లు అభివృద్ధిలోకి రావాలి అని యజమాని కోరుకోవాలి. యజమానిగా ఉన్నవాడు అది కూడా అడగడం బరువైపోతే పూజామందిరంలోకి వెళ్ళడం ఇంక అంతకన్నా అన్యాయమైన విషయం ఏం ఉంటుంది? ఇంక దానిమీద వ్యాఖ్యానం చేయడం అనవసరం. కాబట్టి అలాగే పూజ చేస్తారు అని మనం భావన చేయాలి.

పురుషుడు ప్రతిరోజూ పూజ చేస్తాడు. నైమిక్తిక తిథులలో పూజ చేసేటప్పుడు భార్య కూడా ప్రక్కన కూర్చుంటుంది. వినాయక వ్రతంలాంటిది చేసినప్పుడు. వస్త్రధారణా నియమం అన్నప్పుడు ప్రధానంగా ఆడపిల్ల అయితే లంగా వోణీ వేసుకుంటుంది, వివాహిత అయితే చీర కట్టుకుంటుంది. అమ్మవారికి అవే కదా ప్రధానం. కాబట్టి మనం కూడా అవే కట్టుకుంటాం.

ఇక పురుషులకు సంబంధించి వేదం ఒక మాట చెప్పింది –
' వికచ్ఛః అనుత్తరీయశ్చ, నగ్నశ్చావస్త్ర ఏవచ ' –
గోచీ పోయకుండా కేవలం బట్టను చుట్టు మాత్రమే తిప్పి




కట్టడం దిగంబరుడే అవుతుంది. బట్ట గోచీ పోయాలి. వెనక్కి తీసి కుచ్చిళ్ళు పోసి గోచీ వెనక్కి దోపుకోవాలి. దానిని 'కచ్ఛము' అంటారు.

' వికచ్ఛః '- గోచీ పెట్టుకోలేదు; అనుత్తరీయశ్చ – పైనఉత్తరీయం లేదు;

అంటే ఉత్తరీయం ఒక్కటే ఉండాలి పురుషుడికి. _చొక్కా కానీ, బనీను కానీ ఏదీ ఉండకూడదు

పూజ చేసేటప్పుడు.

దేవాలయంలోనైనా అంతే. కళ్యాణం చేసుకోవడానికి వెళ్తే ఎవరో వచ్చి చిన్నపిల్లలకి చెప్పినట్లు చొక్కా విప్పండి, బనియను విప్పండి అని చెప్పక్కరలేదు. మనంతటట మనమే తీసి కూర్చోవాలి. ఎందుకంటే భగవంతుని యొక్క అనుగ్రహాన్ని అపేక్షిస్తున్నావు. నీ గుండెలలో ఏ పరమాత్మ ఉన్నాడో వాడే ఎదురుగుండా ఉన్నాడు.

వాడు వీడికి, వీడు వాడికి కనపడాలి. ఉత్తరీయం ఒక్కటే వేసుకుంటారు.

గోచీపోసి పంచె కట్టుకోవాలి.

1. ఎడమ భుజం మీద ఉత్తరీయం ఉంటే వాడు భార్యా సహితుడు, మంగళప్రదుడు అని గుర్తు .

2. కుడి భుజంమీద ఉత్తరీయం వేసుకుంటే భార్య చనిపోయింది అమంగళకరుడు .

యజ్ఞయాగాది క్రతువులకు పనికి రాడు అని గుర్తు .
అసలు ఉత్తరీయం వేసుకోకపో- తే పూజకు అర్హుడు కాదు అని గుర్తు
. కాబట్టి ఉత్తరీయం లేకుండా ఉండకూడదు.
ఇంటికి ఎవరైనా పెద్దలు వస్తు- న్నారు అనుకోండి నీయందు పెద్దరికం వాళ్ళు చూస్తున్నారు అనడానికి గుర్తు స్వాగతం చెప్ప- డానికి ఇంటి బయటికి వచ్చిన ఇంటి యజమాని ఎడమ భుజం మీద ఉత్తరీయం ఉన్నదా లేదా అన్నది చూసుకోవాలి.
నేను ఎవరి ఇంటికైనా వెళ్ళాను అనుకోండి, ఆయన ఎడమ భుజం మీద ఉత్తరీయం వేసుకుని ఎదురు వచ్చి స్వాగతం పలికాడు అనుకోండి ఆయన అభ్యున్నతి కొరకు మంచిమాట- లు చెప్పవచ్చు.
ఆయన అలా రాలేదు అనుకోండి నాపని చూసుకుని వెళ్ళిపోవ- డం మంచిది. ఎందుకంటే నాకు అయన పెద్దరికం అనడానికి గుర్తు ఏమిటంటే భుజం మీద ఉత్తరీయంతో స్వాగతం పలకాలి. మీరు గమనించండి కావ్యాలలో, పురాణాలలో భుజం మీద ఉత్త- రీయంతో స్వాగతం పలికాడు అని ఉంటుంది. అప్పుడే పెద్దలు మాట్లాడతారు. కాబట్టి ఉత్తరీ- యం ఉండాలి. నువ్వు భగవం- తుడితో సమన్వయము అవుతు- న్నావు. ఆయన చేయి చాపాలి, కాళ్ళు చాపాలి, ఆయన తింటే కదూ నువ్వు పెట్టింది అందింది. ఆయన అనుగ్రహించాలంటే నువ్వు మంగళప్రదుడివై అయి ఉండాలి. ఉత్తరీయం వేసుకుని ఉండాలి.
' అనుత్తరీయశ్చ, నగ్నశ్చ – వాడు బట్టలు లేకుండా పూజ చేశాడు అని గుర్తు. 'అవస్త్రఏవచ' – మళ్ళీ నొక్కి చెప్పింది వేదం. వాడు నగ్నంగా ఉన్నాడు. నగ్నము అన్నమాటకు అర్థం అంటే దిక్కులు కప్పని వాడై ఉన్నాడు.
ఒక చుట్టు చుట్టి కట్టాను అనుకోండి పూజకు పనికిరా- ను. గోచీపోసి కట్టే కూర్చోవాలి. అందుకే వేదం చదువుకున్న పెద్దలు, వాళ్ళు భోజనం చేస్తుంటే కనీసం అంగవస్త్రం అంటారు చిన్న గుడ్డ అయినా సరే గోచీ పోసుకుని కూర్చుని భోజనం చేస్తారు తప్ప అసలు వికచ్ఛంగా భోజనం చేయరు. వికచ్ఛంగా పూజ దగ్గరికి వెళ్ళరు.
దేవాలయంలో అంతరాలయ ప్రవేశం చేయరు. అలా పంచె కట్టుకునేటప్పుడు ఆ పంచెకి కానీ, ఉత్తరీయానికి కానీ అంచు ఉండాలి. అంచు లేని బట్ట కట్టాడు అంటే అమంగళప్రదు- డు అని గుర్తు.
అవతలి వాడు పదికాలాలు బ్ర- తకాలి అని కోరుకుంటే అంచు ఉన్న బట్టలు తీసుకువచ్చి పెడతారు. ఒక ప్యాంటు గుడ్డ నేను పెట్టాను అనుకోండి, దానికి అంచు ఉండదు. అందుకే పీట- లమీద అల్లుడికి పెట్టాలి అంటే నీకు కోటు కుట్టించాలి అని మోజు ఉంటే బయట కుట్టించు. పీటల మీద కూర్చున్నాడు భగవత్ కార్యంలో. ఆయుఃకార- కం నువ్వు ఇచ్చేది. నువ్వు ఉత్త- రీయం వేసుకోవాలి. ఉత్తరీయం లేకుండా బట్టలు పెట్టకూడదు. ఉత్తరీయం లేకుండా బట్టలు పుచ్చుకోకూడదు. అంచు ఉన్న బట్టలు పెట్టాలి. అందుకే ఇప్ప- టికీ మనవాళ్ళు పంచెల చాపు పెడతారు.
పరమమంగళప్రదుడు అనడా- నికి గుర్తు అంచు ఉన్న బట్ట గోచీ పోసుకుని కట్టుకుని ఉత్తరీయం వేసుకుని ఉంటే పరమ మం- గళప్రదుడు. శౌచంతో ఉన్నాడు అని గుర్తు. పూజ దగ్గరికి వెళితే లాల్చీ, బనియను కూడా పనికి- రావు. తీసేసి ఉత్తరీయం కప్పుకు- ని గోచీ పోసి పంచె
కట్టుకుని కూర్చుని పూజ చేయాలి. గోచీ ఎంత బాగా పోయాలి. అంచు ఎంత బాగా మడత పెట్టాలి సంబంధం లేదు. ఒక అంచు తీసి నీకు వచ్చినట్లు దోపుకుంటే చాలు కచ్ఛ ఉన్నట్లే. కాబట్టి పురుషుడికి పూజ చే- సేటప్పుడు వస్త్రధారణయందు అటువంటి నియమము ఉన్నది. అదేం పెద్ద విశేషమా? అదేం బ్ర- హ్మావిద్యేం కాదు. పూజయందు ఎప్పుడూ గోచీపోసి పంచె కట్టు- కుని ఉత్తరీయం వేసుకుని పురుషుడు పూజ చేయవలసి ఉంటుంది.

# కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరుడు

ముడుంబై వేంకటాచార్యులు

.అతని కిరాత వేషాన్ని విని అనుమాన పడకండి .మరలా చెబుతున్నా అతడు సాక్షాత్తు శ్రీ మన్నారాయణ స్వరూపుడే ప్రస్తుతం పద్మావతి మనస్సు నిండా శ్రీ నివాసుడే యున్నాడు.అమెతో ఆయనకు వివాహము జరుపక పోతే పద్మావతి బ్రతుకదు.ఇదిసత్యము అనగా ధరణీ దేవి నా కుమార్తె ఎక్కడ ఉన్నా సుఖంగా ఉండాలనే ఆమె తల్లిదండ్రులు గా మేము కోరుకునేది.

నా కుమార్తె కోరుకుంటే తప్పని సరిగా ఆ శ్రీ నివాసునకే ఇచ్చి వివాహం చేస్తాం అని నమ్మకంగా చెప్పి సోదికత్తె కోరిన విధంగా ఆమె ను గౌరవంగా సత్కరించి ఆమెను సాగనంపి ధరణీ దేవి తన కుమార్తె ఉన్న భవనానికి వెళ్ళింది ఎప్పుడూ చలాకీగా తిరుగుతూ ఉండే పద్మావతిని మంచంపై చూడగానే ధరణీ దేవి కి కళ్ళవెంబడీ నీళ్ళు రాగా ఆమె తో అమ్మా ! పద్మావతీ ఎప్పుడూ సంతోషంగా తిరుగుతూ కనిపించే నువ్వు ఇప్పుడు ఇలా అయి పోయా వేమిటి? నీకు నీ తల్లి ని మించిన స్నేహితురాలు ఎవరుంటారమ్మా. .. నీవు శారీరకంగా లేదా మానసికంగా ఏదైనా బాధపడుతున్నావా! సందేహించకు నీ మనస్సులో ఏదైనా కోరిక ఉందా ! ఆ కోరిక నేను తీర్చలేనని బాధ పడుతున్నావా! ముందు నీ మనస్సులో ఉన్న బాధ ఏమిటో తెలియజేయి ..... నేను నీతో చెప్పను చెప్పలేను అంటావా.. నువ్వు ఇలాగే ఉంటే నిన్ను నేను ఈవిధంగా చూస్తూ బ్రతుక లేను ఏవిషమైన మ్రింగి మరణించాలని ఉంది .అంటూ గట్టిగా వెక్కి వెక్కి ఏడవ సాగింది. పద్మావతి ... ఆమె ను ఓదార్చుతూ ..... అమ్మా దుఃఖించకు యదార్ధముగా నా తల్లి తండ్రులకు చెడ్డపేరు తెచ్చే ఏ పని నేను చేయలేదు. ఇది సత్యం . ఇది ఎవ్వరికీ చెప్పుకోలేని విషయం నాది. అయినా నీ వు నా తల్లివి గాన జరిగిన విషయం యదార్ధం గా చెబుతున్నా .నీ అనుమతి తో నేను నా చెలికత్తెలతో పూల ఉద్యాన వన మునకు వెళ్ళితిని అక్కడ తామర రేకులు వంటి నేత్రములు గల అందమైన పురుషుని చూశాను. అతని సుందర నేత్రములు, ముఖము నా మనస్సును ఆకర్షించింది. యదార్ధంగా అతను లేక పోతే నేను బ్రతుక లేను అనిపించింది . ఇది సత్యం.అతని కంఠం పై కౌస్తుభ మణి, చేతులలో శంఖ, చక్రాలు ప్రకాశిస్తున్నాయి. అని ఎంతో ఆనందంగా చెబుతుంటే.. ధరణీ దేవి ఇది నిజమా! నీ బ్రమా! అంది.పద్మవతి..అమ్మా నేను చెప్పిన విషయం సత్యం.ఈనాటికీ నా నేత్రాలు అతనిని దర్శించాలనే తహ తహ లాడుతున్నాయి.అనగా ధరణీ దేవి పద్మావతి తో కంగారు పడకు నీ మానసిక వేదన తొలగే విధంగా మీ నాన్నగారి తో నేను మాట్లాడుతానని ఆమె తో చెప్పి తన భర్త ఆకాశరాజు ఉన్న భవనం కు వెళ్ళింది.

(ఇంకా ఉంది)

. కలియుగ ప్రత్యక్షదైవం శ్రీ వేంకటేశ్వరుడు -20వ భాగం

ధరణీ దేవి తన భర్త ఆకాశరాజు చెంత కేగి మన కుమార్తె మానసికంగా కృశించుటకు కారణము తెలియక శారీరక అనారోగ్యము గా భావించి మంచి వైద్యుని పిలిపించి అతడు ఇచ్చిన మందులు వాడుతున్నాను. ఒక వేళ దృష్టి దోషము అయి ఉండ వచ్చని తొలగుటకు తగిన క్రియలు జరిపించినాను. అంతేకాదు మన పద్మావతి చెలికత్తెలను అగస్త్యేశ్వర స్వామి ఆలయము నకు పంపి మన కుమార్తె పేరుతో అభిషేకములు, పూజలు జరి పించ మని పంపడం జరిగింది. ఎప్పుడూ లేని విధంగా మన కుమార్తె

ఏమీ తినక,త్రాగక మంచం పై పడి ఉంటోంది . నేను మన కుమార్తె పరిస్థితి తలుచుకుని ఏమీ తోచక నేను మానసికంగా బాధ పడుతుంటే దైవికంగా ఒక సోదికత్తె రావడం జరిగింది. ఆమె మన పుష్ప ఉద్యానవనం లో మన పద్మావతి కిరాత రూపంలో నున్న ఒక సుందర పురుషుని చూసి వరించిందని అమె మనస్సు పూర్తిగా అతని పై లగ్న మైనందువల్ల వల్ల బెంగతో ఏమీ తినక,త్రాగక అలా ఉందని తెలియజేసింది. తిరిగి నేను పద్మావతి చెంతకు వెళ్ళి ప్రేమతో బ్రతిమాలి అడుగగా సోదికత్తె చెప్పిన విషయాలు మన కుమార్తె చెప్పిన విషయాలు ఒకే విధంగా ఉన్నాయి. అంతేకాదు ఆ సోదికత్తె నాతో సాక్షాత్తు సకల జగత్తుకు సృష్టి, స్థితి,లయ కారకుడు అయిన ఆ పరమాత్మ సుందర కిరాత రూప వేషధారి గా వచ్చి మీ అమ్మాయి మనస్సు పూర్తిగా స్వామి తనను ఆకర్షించే విధంగా చేసు కున్నాడు. మీ అమ్మాయి కి ఆయనతో వివాహం జరిపించక పోతే మరణిస్తుంది .ఇది సత్యమని సోది కత్తె తెలియజేసింది. మన పద్మావతి ప్రత్యక్షంగా చూసిన వరునికి సంభందించిన పవిత్ర ధర్మదీక్షగల ఉత్తము రాలు ఒకామె మనతో మాట్లాడటానికి వస్తున్నట్లు సోదికత్తె చెప్పిందని తన భర్త ఆకాశరాజు కు వివరించి చెప్పింది.

ఇదే సమయంలో పద్మావతి పూజల నిమిత్తం అగస్త్యేశ్వర స్వామి ఆలయము నకు వెళ్ళిన పద్మావతి చెలికత్తెలు ,ఆలయ పురోహితులు, పూజలో పాల్గొన్న బ్రాహ్మణులు అంతా కలిసి ఆకాశ రాజు చెంతకు రాగా ఆ రాజు ధరణీ దేవి తో కలసి ఆలయ పురోహితులు, బ్రాహ్మణులు అందరికీ వస్త్రములు తాంబూలాది సత్కారములు జరిపి ,ఆ రాజ దంపతులు ఇరువురూ వారి ఆశీస్సులు పొంది వారిని సాగనంపుట జరిగింది.తదుపరి పద్మావతి చెలి కత్తె లతో కొత్తగా ఒక "పవిత్ర పుణ్య స్త్రీ" కొత్తగా కనిపించగా ఆమె ఎవరని? పద్మావతి పరిచారికలను ధరణీ దేవి ప్రశ్నించగా ఈమె ది "వేంకటాచల మని". ఈమె పేరు "వకుళమాలిక " అని తెలియజేస్తూ,. ఆమెకు మీతో మాట్లాడే పని ఉందని ఆమె కోరిన కారణంగా మీ చెంతకు తీసుకొని వచ్చాము అని చెప్పగా సోదికత్తె చెప్పిన ఆమె ఈమే అయి ఉండవచ్చని ధరణీ దేవి భావించింది.వకుళమాలికను ఆహ్వానిస్తూ రత్నపీఠాన్ని అలంకరించుకుని చూపింది. ఆమె రూపము తేజస్సు చూసి ధరణీ దేవి మీరాకతో మా జన్మ చరితార్థ మయినది. మీ రాకకు గల కారణము తెలియజేయమని కోరింది.వకుళమాలిక ఆమె తో నేను మీ కుమార్తె పెళ్ళి విషయం మాట్లాడటానికి వచ్చాను.వరుడు సాక్షాత్తు శ్రీ మన్నారాయణ స్వరూపుడు . అతని పేరు శ్రీ నివాసుడు. ప్రస్తుతం వేంకటాచలం లో నివాస ముంటారు.ముందు ఒక వివాహం అయ్యింది.అయితే ఇంతవరకూ సంతానం లేదు. అందువల్లనో లేక మీ అమ్మాయిని చూసి ఇష్ట పడ్డానని తెలియజేశారు. ఆకారణం మా శ్రీనివాసునకు మీ కుమార్తె నిచ్చి వివాహము. జరుపుతారని అడగడానికి వచ్చానని తెలియజేసింది.ధరణీ దేవి ఆ వృత్తాంతము అంతా విని తన పుత్రుని పిలిచి మీతండ్రి గారిని పిలువ మని పంపింది. మీరు వధువు కోసం వెదుకు తుంటే మేము వరుని వెదకే పనిలో ఉన్నాం.మీరు చెప్పే వరుడు ఎవరు? ఏదేశము వాడు ?ఇతని తల్లి తండ్రులు ఎవరు ? జాతి, కులము, గోత్రము, ప్రవర , నక్షత్రం ఏమిటి? అని ప్రశ్నించగా వకుళమాలిక సమాధానం చెబుతూ ఈ పెండ్లి కుమారుని తల్లి తండ్రులు -దేవకీ,వసుదేవులు.వీరు చంద్ర వంశస్తూలు. పుట్టిన నక్షత్రం -శ్రవణం మంచి లక్ష్మీ సంపన్నులు .ఇరువది ఐదు సంవత్సరముల వయస్సు గల వాడు.ధరణీ దేవి తనభర్త తో ఈమె మన కుమార్తె కొరకు తెచ్చిన వివాహ సంబంధం. మీ పుత్రిక కూడా "వేంకటాచల " నివాసి యగు ఈ శ్రీనివాసు ని సంబంధమే కోరుతున్నది. అయినా అతని కులము, గోత్రము ,విద్య , బలము వంటి విషయాలు అడిగి తెలుసుకోండి, పిల్లల ఇద్దరి నక్షత్రాలు జ్యోతిష్య పండితులైన బ్రా-

హ్మణులకు చూపించి జాతకాలు కలిశాయో లేదో చూపించండి. మన కుమార్తె కు వచ్చిన సంభందం విషయంలో సోదికత్తె చెప్పిన వరుడు సాక్షాత్తు ఆ.శ్రీ మన్నారాయణ స్వ రూపుడైన శ్రీ నివాసుని తో నీ కుమార్తె కు వివాహం జరుపక పోతే మన కుమార్తె బ్రతుక దని మరీమరీ చెప్పింది. ఈవిధంగా ఆమె చెప్పిన విషయాలు అన్నీ మరల మరలా తన కుమార్తె ఏమైపోతుందో నన్న భయం ఆమె ను వెంబడి స్తోంది ఇంత వరకూ సోదికత్తె చెప్పినట్లే జరుగుతోంది.అయినా మన కుమార్తె విషయం గాన అన్ని విషయాలు మనమే జాగర్తగా పరిశీలించి వివాహం చేయడం మన భాద్యత అని భర్తె కు తెలియ జేసింది. ఆకాశరాజు సరేనని ముందుగా తన కుమార్తె పద్మావతి చెంత కు వెళ్ళి నీ పెళ్ళి విషయంలో నేను నీ ఇష్టానికి వ్యతిరేకంగా ఎటువంటి నిర్ణయం తీసుకోను.నీ మనస్సులో ఎవరైనా ఉన్నారా.... ఉంటే తెలియజేయ మని అడిగారు .అనగా పద్మావతి చిన్నగా నవ్వుతూ సిగ్గు పడుతూ నేను మీకు చెప్పలేక పోతున్నా ...మా.. అమ్మా ను అడగ మని చెప్పింది. సరే నని ఆకాశరాజు నవ్వుకుంటూ అక్కడ నుండి వెళ్ళి జ్యోతిష్య పండితులు అందరినీ పిలిపించారు. వారందరితో చర్చించగా వధూవరులు ఇరువురకూ ఈ సంబంధం అన్ని విధాలా చక్కగా ఉందని తెలియజేయగా ఇరువురికీ మంచి శుభ ముహూర్తం నిర్ణయించి శుభలేఖ కూడా తయారు చేయమని కోరగా అక్కడ ఉన్న పండితులు అంతా కలసి శుభలేఖ తయారుచేసి ఆకాశరాజు కు అందించారు. వరుడు సాక్షాత్తు శ్రీ మన్నారాయణ. డు గాన నా పూర్వ జన్మ సుకృతం.సాక్షాత్తు పరమాత్మ మా ఇంటి అల్లుడు గాన మా పెద్దలంతా తరిస్తారని సంతోషించాడు. ఆకాశరాజు తన కుమారుని పిలచి బృహస్పతిని మన గృహానికి ఆహ్వానించమని పంపారు.దాంతో అతడు దేవేంద్ర సభకు వెళ్ళి ముందుగా ఇంద్రునికి నమస్కరించి తదుపరి దేవగురువు బృహస్పతి చెంతకు వెళ్ళి నమస్కరించి తన సోదరి శుభలేఖ అందించి తన తండ్రి గారు తనతో తీసుకొని రమ్మన మన్నారని తెలియజేసి నాడు. బృహస్పతి శుభలేఖ చూసి ఆకాశరాజు కుమారుని తో కలసి ఆకాశరాజు గృహము నకు రాగా అఖండ స్వాగత సత్కారములు జరిపి అయ్యా! లగ్న పత్రిక చూసే ఉంటారు.మీఅభిప్రాయం తెలుసు కుంటే గాని ముందుకు వెళ్ళ కూడదని అను కుంటున్నాను.మీరు ఏమంటారు అనగా బృహస్పతి ఓరాజా! నేను ఈ భూమిపైకి వచ్చేది చాలా తక్కువ గాన నాకు ఈభూమి పైన జరిగే విషయాల పట్ల అవగాహన లేదు.పైగా నాకు అంతగా పరిచయాలు లేవు. ఈభూమి పై మంచి తేజో సంపన్నులు .ఇక్కడ శ్రీ శుక యోగీంద్రులు ఉన్నారు.వారిని అడిగితే శ్రీ నివాసుని చరిత్ర సంపూర్ణంగా తెలుస్తుంది.అని తెలియజేయగా ఆకాశరాజు తన సోదరుడైన తొండమానుని శుకయోగీంద్రుని చెంతకు వెళ్ళి వారిని పిలుచుకు రమ్మనమని పంపగా ఆయన వెళ్ళి వారికి నమస్కరించి ఆకాశరాజు పంపగా వారిసోదరుడను తొండ మానుడను అని నమస్కరించాడు. వారు ఆశీర్వదించగా .మాసోదరుని కుమార్తె పద్మావతిని, "వేంకటాచలం" శ్రీ నివాసున కు ఇచ్చి వివాహం చేయాలని ఉంది.వీరికి వివాహం చేయవచ్చా !చేయకూడదా ! తెలుసు కోవాలి అని బృహస్పతి తోపాటు మిమ్ములను కూడా ఆహ్వానించి యున్నాము.అనగా శ్రీ శుక మహర్షి ఆనందంతో మధ్యాహ్న స్నాన సంధ్యా వందనాదులు ముగించుకుని తులసి పూసల మాలలు,ధర్బల కిరీటం వంటి యోగి లక్షణాలు సంపూర్ణంగా కనిపించే విధంగా అలంక రించు కుని, తోండమానుని తో కలిసి గుర్రము పై ఆకాశరాజు గృహం చెంతకు రావాలని ఊరి పొలిమేర కు రావడం జరిగింది.ఆకాశరాజు రథ, గజ, తురగ, పదాతి దళములతో ఊరి పొలిమేర నుండి ముందు గా పండితుల వేద ఘోషతో వారిని దర్శించుటకు వచ్చిన అనేకమంది భక్తులతో ఆహ్వానం పలుకుతూ ఏనుగు పై

ఊరంతా ఊరేగించారు.ఆకాశ-రాజు తన వాహనం దిగి సాష్టాంగ నమస్కారం చేసి, తనరాజ భవనము నకు తీసుకొని వెళ్ళి అతిథి మర్యాదలు గావించి బృ-హస్పతి ఎదురుగా నున్న సింహా సనంపైన కూర్చోమని ఆహ్వానిం-చారు. వారు కూర్చున్న తరువాత ఆకాశ రాజు తన కుమార్తె పద్మావ-తి ని "వేంకటాచలం" శ్రీ నివాసు నకు ఇచ్చి వివాహం చేయాలను కుంటున్నాము.లగ్న పత్రిక కూడా వ్రాయించడం జరిగింది . కన్న-తల్లి తండ్రులు గా వధూవరుల భవిష్యత్తు ఎలా ఉంటుందో నన్న భయం.అనగానే శుక మహర్షి ఓరాజా! శ్రీ నివాసుడు నీకు అల్లు-డుగా లభించుట నీ పూర్వజన్మ సుకృతం . మీ పెద్దలు చేసుకున్న పుణ్యఫలం.

ఇంక ఆలోచించక పెళ్ళి ఏర్పా-ట్లు చూడమని చెప్పారు.

కలియుగ ప్రత్యక్షదైవం శ్రీ వేంక-టేశ్వరుడు --23వ.భాగం

శ్రీ నివాసుడు,లక్ష్మీదేవి ఎడబా-టును తలుచుకుని భరించ లేక దుఃఖిస్తుంటే,బ్రహ్మ స్వామి దుఃఖం చూడ లేక మీరు ఆజ్ఞపిస్తే నేను వెళ్ళి అమ్మ ను ఒప్పించి తీసుకు వస్తానన్నా-డు.అప్పుడు శ్రీ నివాసుడు బ్రహ్మ తో ఆమె నాకు దూరంగా వెళ్ళిం-దంటే నామీద ప్రేమ లేక కాదు. ఒక సారి మాటలు సందర్భంగా నాభార్య తో కలియుగం లో అధర్మం మూడు పాళ్ళు, ధర్మం ఒక్క పాలు మాత్రమే ఉంటుంది . గాన కలి-



యుగంలో నేను అవతరిస్తే నూటికి 75శాతం మంది అవ మానించే వారు ఎక్కువగా ఉండే అవకాశం ఉంది .గాన అవత-రించ నని గతంలో లక్ష్మీ-దేవి కి చెప్పాను.ఈభూమి మీద ఉన్న సకల జీవరాశి లక్ష్మీదేవి తన సంతానం గా భావిస్తుంది. గాన కలియుగం లో భూమి పైన నేను ఉండక పోతే తన సం-తానానికి రక్షణ ఉండదని అందులకే నన్ను భూమి పైకి రప్పించాలని బృగు మహర్షి నన్ను కాలుతో తన్ని తే నావక్షస్థ-లం లక్ష్మీదేవి ఉండే చోటు గాన తనను తన్నాడు అనే నెపంతో తాను కరవీరపురం వెళ్ళితే నేను కూడా ఆమె ఎడబాటు భరిం-చలేక భూమి పైకి నేను కూడా వస్తానని లక్ష్మీదేవి అలా చేసింది. అంతే గాని నామీద ప్రేమ లేక పోవడం కాదు. ఆమె కు నామీద ఎంత ప్రేమాభి మైదానాలు ఉన్నాయో అంతా తన సంతానం మీద ఉంచుతుంది ఆకారణంగా ఇలా జరిగిందని స్వామి తెలియ జేశారు.

శ్రీ నివాసుడు కుమార స్వామి ద్వారా సూర్యుని పిలువగా ఆయన వచ్చి నమస్కరించి రెండు చేతులు గౌరవ సూచకం గా కట్టుకొని నిలబడగా...... నీవు కరవీర పురం వెళ్ళి అక్కడ ఉన్న లక్ష్మీదేవి ని తీసుకొని రమ్మనమని శ్రీ నివాసుడు ఆజ్ఞ పించగా ... సూర్యుడు వినయ విధేయతలతో తలవంచి నమ-స్కరిస్తూ "ఆమె నాతో రావడా-నికి అంగీక రిస్తుందా అన్నారు! దానికి శ్రీ నివాసుడు నీవు లక్ష్మీ-దేవి చెంతకు వెళ్ళి దుఃఖించడం ప్రారంభిస్తే ఆమె సూర్యుని దుఃఖానికి కరిగి నీ మాట కాదని ఎవరైనా తప్పుగా ప్రవర్తి స్తున్నా-రా! అని అడుగు తుంది.నీభర్త వట్టి నేలపై చైతన్యం లేకుండా పడియున్నాడు.అని తెలియ-జేస్తే ఆమె. పరుగు పరుగున నా చెంతకు వస్తుందని తెలియ జేశారు. సూర్యభగవానుడు శ్రీ నివాసుని కి నమస్కరిస్తూ ఈ సకల జగత్తుకు సృష్టి, స్థితి, లయ కారకులు మీరు. జగమెరిగిన మాతల్లి మీ ధర్మపత్ని లక్ష్మీదేవి ఆమె ముందు నేను నటించిన నంత మాత్రాన మా అమ్మ కు తెలియ దా! అంటే శ్రీ నివాసుడు నవ్వుతూ" నా మాయా ప్రభావం " అమె పై కూడా పనిచేస్తుంది విజ-యోస్తు అని ఆశీర్వదించి ఇంక నీవు మాట్లాడకు అనకుండా

వెంటనే వెళ్ళమని ఆదేశించా-రు. అని సూర్యుడు మనస్సులో భావించి స్వామికి నమస్క-రించి తన రథము పై వేగము గా కరవీరపురము వెళ్ళి తల్లి లక్ష్మీదేవి కి నమస్కరించి స్వామి చెప్పిన-ట్లు విషయం వివరించగా ఆతల్లి దుఃఖం తో సూర్యుడి రథము పై వాయువేగము తో శ్రీ నివాసుని చెంతకు వచ్చి స్వామికి నమ-స్కరించారు. వారు ఒకరి నొకరు వారి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకో వడం జరిగింది. బ్ర-హ్మ,రుద్రాది దేవతలు ఎవరైనా మీ మాయలో పడ వలసిందే అని విన్నాను. ఇప్పుడు నన్ను కూడా మీమాయ లో పడవేశారు అని నవ్వుతూ లక్ష్మీదేవి పలికి నన్ను పిలిచిన కారణం ఏమిటో తెలియజేయమని ప్రార్థించిం-ది. దానికి శ్రీ నివాసుడు నేను రామచంద్రుడుగా అవతరిం-చి న సమయంలో నా తండ్రి ఆజ్ఞ గా మనం అరణ్యవాసం అనుభవించే సమయంలో రావణుడు నిన్ను బంధించి లంకకు తీసుకు వెళ్ళాలను కున్న సమయంలో దేవతలు రావ-ణునితో నీవు భందించి తెస్తున్న సీత అసలు సీత కాదని నమ్మించి రావణుని బంధీ నుండి నిన్ను తప్పించి అగ్ని హోత్రుని చెంత భద్రపరచడం జరిగింది .నీకు బదులు వేదవ-తిని అసలు సీతగా దేవతలు రా-వణునకు చెప్పి నమ్మించి ఆమె ను అతనితో పంపడం జరిగింది . వేదవతి తన తండ్రి మాట నెరవేర్చాలని తన తండ్రి చేసే తపస్సు ఆయన తదనంత-రం తాను ఆచరిస్తూ ఉన్న సమయంలో ఆమె చెంత కు రావణుడు వెళ్ళి కామం తో ఆమె తపస్సు నాశనం చేయాలని చూశాడు.ఆమె రావణుని శపించి అగ్నిలో దూకింది ఆమె గొప్ప తపో సంపన్న రాలు గాన అగ్నిదేవుడు ఆమె ను కాల్చకుండా తనలో పవిత్రంగా ఉంచి దేవతలు చెప్పి నట్లు ఆసలు సీతను తనలో పవి-త్రంగా ఉంచి వేదవతి ని అసలు సీతగా రావణుని నమ్మించి అతని తో పంపడం జరిగింది. ఆమె రావణుని వల్ల లంకాన-గరం లో చాలా బాధలు అనుభ-వించింది. ఆసమయంలో రావణుని లంకకు శ్రీ రామచం-ద్రుని గా నేను వెళ్ళి అతనిని సంహరించడం జరిగింది . అప్పుడు నీవు నాతో రావణుని వల్ల నానా బాధలు అసలు నేను అనుభవించాలి . కాని నేను పడ వలసిన నానాబదులు వేదవతి అనుభవించింది. ఆమె మి-మ్ములను వివాహం చేసుకోవా-లని భావించే తపస్సు ప్రారంభిం-చింది. కాని అది రావణుని కారణంగా ఫలించ లేదు. ఆసమ యంలో నీవు నన్ను వేదవతి-ని వివాహం చేసుకోమని ప్రార్థిం-చావు.కానీ రామావతారంలో నేను ఏకపత్నీ వ్రతాన్ని అనుస-రిస్తున్న కారణంగా నీవు నన్ను ప్రార్థించి నా నేను వేదవతి ని ఆనాడు వివాహం చేసుకో లేక పోయాను. కలియుగం వచ్చిన తరువాత ఇప్పుడు ఆమె ఆకాశరాజు కుమార్తె పద్మావతి గా అవతరించింది. గాన నీ మాట ప్రకారం పద్మావ-తి ని వివాహం చేసుకోవాలని భావిస్తున్నాను. పాపం ఆనాడు వేదవతి,సీతగా నీవు అనుభ-వించ వలసిన కష్టాలన్నీ ఆమె అనుభ వించింది. ఆమె ఋణం నేను, నీవు తీర్చు కోలేము.గాన ఆమెను ఇప్పుడు వివాహం చేసుకోవాలని భావించాను. అనగా లక్ష్మీదేవి పద్మావతి తో వివాహ నికి తన అంగీకారం తె-లియజేసింది అంతేకాదు పద్మావతి ని వివాహం చేసుకో-మని ఆనందంగా చెప్పింది. లక్ష్మీ ,శ్రీ నివాసులను అక్కడ ఉన్న బ్ర-హ్మాది దేవతలు ఋషులు అక్కడ ఉన్నవారు అంతా చూసి చాలా ఆనందించారు.

వివాహమునకు కావలసిన వంట సరుకులు,పాత్రలు. స్త్రీలకు సంభందించిన వస్త్రము-లు , ఆభరణములు వంటి సమస్త వస్తు సదుపాయములు బ్రహ్మగారు ఏర్పాటు చేయడం జరిగింది.కొంత మంది స్త్రీలు మంగళకర దీపములు ఉంచగా మరి కొంత మంది మంగళ గీ-తములను ఆలోచించుట జరు-గుతోంది.శ్రీ నివాసుని కల్యాణం చూడటానికి శ్రీ కృష్ణుని కోడళ్ళు సంతానం వారి బంధువులు అంతా హాజరు కాగా వారికి వసతి సౌకర్యములు వకుళాదేవి ఏర్పటుచేయడం జరిగింది.

(ఇంకా వుంది)

# శ్రీ ఆంజనేయం

## ధారావాహిక

### శ్రీ ధ్యానాంజనేయస్వామి వారు (కర్మన్‌ఘాట్)



డా॥కె.రామానందం

హైదరాబాద్ `సికింద్రాబాద్ జంట నగరాలలో అనేక ప్రసిద్ధ దేవాలయాలు ఉన్నవి. నగర చుట్టుప్రక్కల కూడా కొన్ని పురాతన దేవాలయములు అ రాలుతున్నవి. జj YTగూడ లోని కేసరి హనుమాన్ గుడి, హయత్‌నగర్ గండి చెరువు దగ్గరున్న శ్రీ రంగనాథ ఆలయం, జూబ్లీహిల్స్‌లో ఉన్న పెద్దమ్మ వారి ఆలయం, లోయర్ ట్యాంక్‌బండ్ రోడ్డులోని ఇందిరాపార్కు దగ్గర ఉన్న కట్ట మైసమ్మ గుడి, దిల్‌షుక్‌నగర్‌లో ఉన్న అష్టలక్ష్మి వారి ఆలయం, శాలిబండ లోని అక్కన్న మాదన్న మహాకాళీ మందిరాలతో పాటు ఇంకా ఎన్నో పురాతన ఆలయాలు ఉన్నాయి. ఈ మధ్యకాలంలో కొన్ని కొత్త ఆలయాలు నిర్మింపబడి చూపరులను ఆకట్టుకుంటున్నాయి. అటువంటి ప్రముఖమైన మరియు పురాతన దేవాలయం కర్మన్‌ఘాట్ శ్రీ ధ్యానాంజనేయస్వామి వారి ఆలయం ప్రసిద్ధి చెందింది.

సుమారు 900 సం॥ల క్రితం అనగా క్రీ॥శ. 1143 సం॥లో గొల్కొండ దుర్గాని నిర్మించిన కాకతీయ రాజు `రెండవ ప్రతాపరుద్రుడు. ఒకానొక రోజున తన బటులతో వేటకై బయలుదేరాడు. వేటకు బయలుదేరిన రాజుగారు లక్ష్మీగుడ అనే గ్రామానికి దగ్గర ఉన్న అడవికి చేరి వేటాడి అలసి కొద్దిసేపు విశ్రాంతి తీసుకున్నాడు. విశ్రమించిన రాజుకు పులి గాండ్రింపు విని దాన్ని వేటాడాలన్న కోరికతో ఆ ధ్వని దిశగా వెళ్ళాడు. పులి కనిపించలేదు అయితే అచ్చటి చెట్ల గుబర్లలో నుండి 'శ్రీరామ శ్రీరామ' నామ ఉచ్చారణ వినపడింది. ఆతృతతో అచ్చటి మొక్కలు/తీగెలు వగైరాలు తప్పించి చూడగా అక్కడ పద్మాసనం వేసుకుని ధ్యానముద్రలో, దివ్యతేజస్సుతో కూడిన శ్రీ ధ్యానాంజనేయస్వామి శిలా విగ్రహాన్ని చూచాడు. భక్తి ప్రపత్తులతో స్వామిని అర్చించి ప్రతాపరుద్రుడు తన కోటకు తిరిగి వెళ్ళాడు. అదే రోజు ఆంజనేయస్వామి రాజు గారి స్వప్నంలో కనబడి తన విగ్రహం కనపడినచోట ఒక ఆశ్రమం కట్టించమని ఆదేశించాడు. స్వామి ఆనతి మేరకు రాజుగారు ఒక కోవెల నిర్మించి నిత్య పూజలు జరిగేట్టు తగిన ఏర్పాటు చేశాడు.




ఆలయ అభివృద్ధికి అనేక రాజులు కానుకుల సమర్పించగా, చాలా ఉపా యములు అనగా గణపతి, శ్రీరామ, శివ, వేణుగోపాల, జగన్నాథ స్వామి, అమ్మవార్లు ఆలయాలు నిర్మించి వాటి నిర్వహణకు ఆ ప్రాంతంలో పంట భూములను స్వామివా-

రికి అర్పించి ధన్యులైనారు. ఈ ఆలయానికి చా  భక్తులు వచ్చి పూజలు జరిపి తమ కోరికలు తీర్చుకొనేవారు. ఆలయానికి మంచి పేరు లభించింది.

17వ శతాబ్దంలో ఔరంగజేబు అనే మహమ్మదీయ రాజు ఆలయం ప్రాముఖ్యతను తెలుసుకొని, దానిని ధ్వంసం చేయమని తన సైన్యాన్ని పంపించాడు. సైనికులు ఆ ప్రాంతానికి చేరుటకు భయపడ్డారు. స్వామివారి మహిమ వలన ఆ సైన్యం దేవాలయ సరిహద్దులను కూడా చేరలేకపోయింది. ఈ విషయాన్ని తెలుసుకున్న ఔరంగజేబు స్వయంగా ఆలయాన్ని ధ్వంసం చేయదలచి తన సైన్యంతో ఆలయ సింహద్వారం వద్దకు రాగానే పెద్దగా శబ్దం వినిపించింది. గర్భగుడి నుండి 'హే రాజన్! మందిర్ థోడ్ నా హైతో పహలే తుమ్ కరోమన్ ఘట' అని పలుకులు వినిపించాయి. (ఓ రాజా! నా ఆలయాన్ని ధ్వంసం చేయదలుచుకుంటే ముందుగా నీ మనసును దృఢపరుచుకో) ఆ పలుకులు విని అబ్బురపడిన ఔరంగజేబు 'హే భగవాన్! తుమ్ సచ్ హైతో తుమ్హారా సచ్చాయి దిఖావో' (హే భగవాన్! నీలో సత్యముంటే నీ సత్యాన్ని నాకు చూపించు) అనినంతటనే ఓ తాడిచెట్టు ప్రమాణంలో స్వామివారి రూపం కనిపించింది. దాన్ని అర్థం 'కరో (చేయము) మన్(మనసును) ఘట్ (దృఢంగా) అన్నమాట. అదే కర్‌మన్‌ఘాట్ వాడుక భాషలో కర్మన్‌ఘాట్‌గా పేరు



ఏర్పడింది. ఆలయ ప్రాంగణంలో ఒక పుష్కరిణి ఉంది. అందు ముక్కోటి దేవతలు కొలువై ఉంటారని ప్రతీతి. ఇచ్చటి అర్చామూర్తి నిత్యం ధూప దీపాలతో కొలువుతీరి భక్తుల మనోభీష్టాలను నెరవేరుస్తున్నారు.

ఈ ఆలయానికి అనేక ప్రాంతాల నుంచి భక్తులు ప్రతిరోజూ వచ్చి ఆలయంలో ప్రదక్షిణాలు గావించి, పూజలు చేయించి భక్తితో తమ అభీ ష్టాలు తెలుపుకుంటారు. కొందరైతే నలుబది రోజులు హనుమాన్ దీక్ష తీసుకొని ప్రతిరోజూ దర్శించి స్వామి అనుగ్రహాన్ని పొందుతారు. స్వామి భక్తులు అభీష్టం నెరవేరుస్తాడని ప్రగాఢ విశ్వాసం. ముఖ్యంగా కొందరు తమ దీర్ఘ రోగాల బారి నుండి బయటపడుటకు పూజలు జరిపించుకుని ఆరోగ్యవంతులు అవుతారు. కొందరు దంపతులు తమకు సంతానాన్ని ప్రసాదించమని స్వామిని వేడుకుంటారు. వైద్యానికి లొంగని బాధపడే రోగగ్రస్తులు శ్రీస్వామివారి సన్నిధిని చేరి అనునిత్యం పూజలు చేస్తుంటారు. 40 రోజులపాటు మండల పూజ చేసి దీర్ఘరోగాల బారినుండి బయటపడి

తమ శక్తి కొలది భక్తితో స్వామికి కానుకలను సమర్పించుకోవడం చూస్తుంటాము. మండల కాలం పాటు 40 రోజులు నియమ నిష్ఠలతో పూజలు నిర్వహించిన వారికి స్వామి సంతాన భాగ్యాన్ని ప్రసాదిస్తూ ఉంటాడు. స్వామి కరుణాంతరంగడు. ఆయన భక్తుల కొంగుబంగారం. తమ కోర్కెలు నెరవేరగానే స్వామివారికి తమ శక్తి మేర కానుకలు సమర్పించి తమ మొక్కులు తీర్చుకుంటారు.

ఉత్సవాలు: ఈ ఆలయ పాలకవర్గం వారు భక్తుల నిమిత్తం ఉగాది, శ్రీరామనవమి, హనుమజ్జయంతి, నాగపంచమి, వినాయకచవితి, మహాశివరాత్రి, కార్తీక పౌర్ణమి పర్వదినములందు ప్రత్యేక పూజలు జరుపుతారు. ఆలయాన్ని పూలతో సుందరంగా అలంకరిస్తారు. కొన్ని పర్వదినాలలో స్వామివారి ఊరేగింపు నిర్వహిస్తారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంచుతారు. సాయంత్రం పూట పెద్దలు/స్వామీజీల ప్రసంగాలు, వాద్య/నృత్య/గాన వినోద కార్యక్రమములు ఏర్పాటు చేస్తారు. చాలామంది భక్తులు పాల్గొంటారు. పర్వదినాలలో మంగళవారం మరియు శనివారం రోజులలో అభిషేకము, ఆకు పూజ, సువర్ణ పుష్పార్చనలు, వడమాల అలంకరణలు మెండుగా ఉంటాయి. భక్తులు వీక్షించుటకు హారతి ఇచ్చి మంత్రపుష్పం చదువుతారు.

కార్తీకమాసం పురస్కరించుకొని ఆకాశదీపం, శివునికి అభిషేకాలు, అలంకరణలు, దీపాలంకరణలు ఉంటాయి. భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. ఎక్కడ రాములవారి పూజ, భజనలు జరుగుతుంటాయో అక్కడ ఆంజనేయ స్వామి వారు అదృశ్య రూపంలో వచ్చి రామనామ జపం చేస్తారని పెద్దలు ఉవాచ. కర్మన్ఘాట్ ధ్యానాంజనేయ స్వామి కరుణ కటాక్షము మనకు సదా లభించుగాక!



శ్రీరామ పట్టాభిషేకం అనంతరం ఆ కొలువులో జానకీమాత హనుమసేవకు సంతోషించి, తన మేడలోని ముత్యాల హారాన్ని శ్రీ ఆంజనేయునికి కానుకగా ఇచ్చింది. అప్పుడు హనుమ ముత్యాల హారములోని ఒక్కొక్క ముత్యాన్ని తుంచి వింతగా చూడ సాగాడు. అది చూసి అందరూ నివ్వెరపోయారు. కారణమేమిటని ప్రశ్నించగా, హనుమ ఈ విధంగా పలికాడు. “తల్లీ! ఈ ముత్యాల హారంలో నా రాముని వెతుకుతున్నాను అని పలికాడు. అప్పుడు ఆ సభలో ని సభికులు అదే నిజమే అయితే నీలో రాముని చూపించమని అన్నారు. అప్పుడు హనుమకు భక్తితో, దయాకరమైన శ్రీరామామృతముతో ఒళ్ళు పులకరించింది. “ఇదిగో చూడు” అని తన విశాలమైన వక్షస్థలాన్ని రెండుగా చీల్చగా శ్రీ సీతారాములు దేదీప్యంగా హనుముని ఎదలో కనిపించారు. అతని స్వామి భక్తికి సభికులంతా శ్రీ ఆంజనేయ స్వామికి చేతులెత్తి నమస్కరించారు.

శ్రీరాముని హృదయాంతరాలలో నిలుపుకున్న పవనసతుడు, పరమ పావనుడు, ఎక్కడ “శ్రీరామ శ్రీరామ” అనే శబ్దం వినపడుతుందో అక్కడ ఆంజనేయ స్వామి ఉంటాడు. కర్మన్ఘాట్ ధ్యానాంజనేయ స్వామి కరుణా కటాక్షము, మనకు లభించుగాక అంటూ భక్తులు కర్మన్ఘాట్ చేరుకుంటారు.

## జంతర్ మంతర్ లో జర్నలిస్టుల ధర్నాకు కేంద్రం స్పందన
## టీడబ్ల్యూజేఎఫ్ వినతిపై చర్యలు ప్రారంభం
## -ప్రెస్ కౌన్సిల్‌కు కేంద్ర సమాచార,ప్రసారాల శాఖ లేఖ

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో జూలై 27న ఢిల్లీలోని జంతర్ మంతర్ లో నిర్వహించిన జర్నలిస్టుల ధర్నా పై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. టీడబ్ల్యూజేఎఫ్ ధర్నా అనంతరం కేంద్ర ప్రభుత్వానికి సమర్పించిన వినతిపత్రం పై చర్యలు ప్రారంభమయ్యాయి. జర్నలిస్టుల సంక్షేమం, హక్కులు, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత,చట్టపరమైన రక్షణ తదితర అంశాలపై టీడబ్ల్యూజేఎఫ్ ప్రధానమంత్రి కార్యాలయానికి వినతిపత్రం సమర్పించింది. ఈ వినతి పత్రంలో అక్రెడేటెడ్ జర్నలిస్టులకు 50 శాతం రైల్వే ఛార్జీ రాయితీ, ఆన్‌లైన్ టికెట్ బుకింగ్ పునరుద్ధరణ, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల సమస్యకు చట్టపరమైన పరిష్కారం, స్వతంత్ర నేషనల్ మీడియా కమిషన్ ఏర్పాటు, వర్కింగ్ జర్నలిస్టుల చట్టాన్ని పునరుద్ధరించడం/సవరణలు చేయడం, జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చట్టం, ప్రింట్,ఎలక్ట్రానిక్,డిజిటల్ మీడియా ఉద్యోగులకు రక్షణ, కొత్త వేజ్ బోర్డు ఏర్పాటు, జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ పథకం తదితర డిమాండ్లను కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు.

ఈ వినతిపై PMOPG/D/ 2026/0139147 నంబరుతో జూలై 28న ఫిర్యాదు నమోదు కాగా, సంబంధిత అంశాన్ని పరిశీలించేందుకు మీడియా యూనిట్ సెల్–Iకి బదిలీ చేసినట్లు రిజిస్ట్రేషన్ వివరాల్లో నమోదైంది. మరో కీలక పరిణామంగా, కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ నుంచి 2026 ఆగస్టు 8న ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పీసీఐ) కార్యదర్శికి అధికారిక లేఖ జారీ అయింది. టీడబ్ల్యూజేఎఫ్ తరఫున సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య సమర్పించిన ఫిర్యాదు ను ప్రస్తావిస్తూ, జర్నలిస్టుల సంక్షేమం, సేవా పరిస్థితులు, చట్టపరమైన రక్షణ, సామాజిక భద్రత, కార్మిక హక్కులకు సంబంధించిన అంశాలపై తగిన చర్యలు తీసుకుని, ఫిర్యాదును వీలైనంత త్వరగా పరిష్కరించాలని ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను కేంద్ర మంత్రిత్వ శాఖ కోరింది. తమ విజ్ఞప్తి మేరకు రైల్వే రాయితీ విషయం పై కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి కూడా స్పందించి రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కు లేఖ రాశారు. కేంద్ర ప్రభుత్వం జర్నలిస్టుల పట్ల సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరించాలని మామిడి సోమయ్య కోరారు.

## సెప్టెంబర్ 19,20 తేదీలలో...ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కౌన్సిల్ సమావేశాలు

ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) జాతీయ సమావేశాలు సెప్టెంబర్ 19,20 తేదీలలో బీహార్ రాష్ట్రంలోని బోధ్ గయాలో జరుగుతాయని ఐఎఫ్ డబ్ల్యూజే వర్కింగ్ కమిటీ సభ్యుడు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య తెలిపారు. అదే విధంగా అక్టోబర్ 28న ఐఎఫ్ డబ్ల్యూజే 76వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆ రోజు దేశవ్యాపిత జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలనే డిమాండ్ తో ఢిల్లీలోని జంతర్ మంతర్ లో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించాలని జాతీయ కార్యవర్గం నిర్ణయించిందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ స్థాయిలో పాత్రికేయుల రక్షణకు ప్రత్యేక చట్టం, సీనియర్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ పథకం, జర్నలిస్టుల రైల్వే రాయితీ పునరుద్ధరణ తదితర డిమాండ్ల సాధనకై తలపెట్టిన ఢిల్లీ జంతర్ మంతర్ ని-

రసనకు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుంచి జర్నలిస్టులను సమీకరించడం జరుగుతుందని అన్నారు. సెప్టెంబర్ 19,20 తేదీలలో బోధ్ గయాలో జరిగే జాతీయ కౌన్సిల్ సమావేశాలకు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుంచి జాతీయ కౌన్సిల్ సభ్యులు, ఆయా రాష్ట్రాల అధ్యక్ష,కార్యదర్శులు హాజరవుతారని పేర్కొన్నారు. ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ అధ్యక్షుడు గోపాల్ మిశ్రా అధ్యక్షతన బోధ్ గయాలో జరిగే ఈ రెండు రోజుల జాతీయ కౌన్సిల్ సమావేశాలలో ఆయా రాష్ట్రాల సమస్యలు, జాతీయ స్థాయి జర్నలిస్టుల సమస్యల పై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తారని మామిడి సోమయ్య తెలిపారు. పత్రికా స్వేచ్ఛ పరిరక్షణ, జర్నలిస్టుల పై జరుగుతున్న దాడులు, రక్షణ చట్టాలు తదితర అంశాలపై జాతీయ సమావేశాలో చర్చించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశాలకు తెలంగాణ రాష్ట్రం నుంచి వివిధ జిల్లాలకు చెందిన ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు హాజరవుతారని, అదేవిధంగా అక్టోబర్ 28న ఢిల్లీ జంతర్ మంతర్ లో జరిగే నిరసన ప్రదర్శన కు రాష్ట్రం నుంచి పెద్ద ఎత్తున జర్నలిస్టులను తరలిస్తామని అన్నారు.

## ప్రజల గొంతుక జర్నలిస్టులు: గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా

డిజిటల్ యుగంలో వేగం కంటే వార్తలో వాస్తవికత, నిష్పక్షపాతం, విశ్వసనీయతే అత్యంత ముఖ్యమని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అన్నారు. ముందు నిజ నిర్ధారణ చేయాలి.. ఆ తర్వాతే వార్తను ప్రసారం చేయాలి అని ఆయన జర్నలిస్టులకు సూచించారు. హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిన్న సాయంత్రం బంజారాహిల్స్ తాజ్ కృష్ణలో నిర్వహించిన ఫెడరేషన్ ఆఫ్ ప్రెస్ క్లబ్స్ తొలి జాతీయ సదస్సును గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ ప్రెస్ క్లబ్స్ ప్రతినిధులు, జర్నలిస్టులను ఉద్దేశించి మాట్లాడారు. మీడియా ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభం మాత్రమే కాదని, సమాజానికి కళ్లు, చెవులు, ప్రజల గొంతుక అని గవర్నర్ అన్నారు.

దేశవ్యాప్తంగా జర్నలిస్టులను ఒకే వేదికపైకి తీసుకురావడం అభినందనీయమన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, సామాజిక భద్రత, వృత్తిపరమైన అభివృద్ధికి ఫెడరేషన్ దోహదపడాలని ఆకాంక్షించారు.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా అనలిటిక్స్ వంటి సాంకేతిక పరిజ్ఞానాలు జర్నలిజానికి కొత్త అవకాశాలను కల్పిస్తున్నాయని, అదే సమయంలో డీప్‌ఫేక్స్, ఏఐ రూపొందించిన వీడియోలు, తప్పుడు సమాచారంతో కొత్త సవాళ్లు ఎదురవుతున్నాయని తెలిపారు. సోషల్ మీడియా ద్వారా సమాచారం వేగంగా వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో జర్నలిస్టుల బాధ్యత మరింత పెరిగిందన్నారు.


సోషల్ మీడియా ప్రభావంతో జెన్–జీ ఆలోచనా విధానం మారుతోందని.. యువతకు వాస్తవ, విశ్వసనీయ సమాచారాన్ని అందించడంలో జర్నలిస్టుల పాత్ర కీలకం అన్నారు. వేగం కంటే వాస్తవ నిర్ధారణ ముఖ్యం అని తెలిపారు.

ఫేక్ న్యూస్‌ను ఎదుర్కొనేందుకు డిజిటల్ లిటరసీ, ఏఐ లిటరసీ, ఫ్యాక్ట్ చెకింగ్ వంటి అంశాలపై ఫెడరేషన్ అవగాహన పెంచాలని సూచించారు. తప్పుడు సమాచారాన్ని అరికట్టడం ప్రభుత్వం ఒక్కదాని బాధ్యత మాత్రమే కాదని, మీడియా, సాంకేతిక సంస్థలు, పౌరులందరి సమష్టి బాధ్యత అని స్పష్టం చేశారు.

'నశా ముక్త్ భారత్', 'టీబీ ముక్త్ భారత్' వంటి జాతీయ కార్యక్రమాలను ప్రజా ఉద్యమాలుగా మలచడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషించాలని గవర్నర్ పిలుపునిచ్చారు. తమ రచనలు, వార్తా సంస్థలు, డిజిటల్ వేదికల ద్వారా ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని జర్నలిస్టులను కోరారు.




# నేపాల్ లో వరద బీభత్సం



RNI No. TELTEL/2011/39497 SEPTEMBER 2026 POSTAL NO. HSE/1043/2017-19
Date of Publication:1st September Date of Posting:8th September




Published, Edited and Printed by T Shanti at Flat No. 504, Tower A06, Rajiv Sahabhavana Nagole-Bandlaguda, Hyderabad-500068. Phone 9490571297 email: teega51@gmail.com , www.chaitanyam.net, Printed at Printography, 5-4-114,Ranigunj, Secunderabad-500001